జయ గోవింద శ్రీ మతే రామానుజాయ నమః జయ గోవింద

శ్రీ గోదా అమ్మవారు ప్రసాదించిన తిరుప్పావై

(ప్రతిపదార్థ తాత్పర్యాది విశేషములతో...)

S-12 14

సంకలన కర్త :
కులపతులు,
న్యాయ వేదాన్త విద్వాన్
కీ॥శే॥ ఉ॥వే॥
శ్రీమాన్ తె.కం. గోపాలాచార్య
స్వామివారు

జయ గోవింద — శ్రీమతే రామానుజాయ నమః — జయ గోవింద

శ్రీమత్యై గోదాయై నమః



శ్రీ ఆండాళ్ ప్రసాదించిన

తిరుప్పావై

(ప్రతిపదార్థ తాత్పర్యాది విశేషములతో)

సంకలనకర్త

కులపతులు, న్యాయవేదాన్త విద్వాన్

కీ॥శే॥శ్రీ ఉ.వే. శ్రీమాన్ తె.కం.గోపాలాచార్య స్వామివారు

పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్రరామానుజ జీయర్ స్వామివారిచే...

ప్రకాశకులు :

శ్రీభాష్యకార సిద్ధాన్త పీఠమ్

భీమవరమ్

తిరుప్పావై

(ప్రతిపదార్థ తాత్పర్యాది విశేషములతో)

సంకలనకర్త :

కీ॥శే॥ శ్రీ ఉ.వే.శ్రీమాన్ తె.కం.గోపాలాచార్య స్వామివారు

ప్రథమ ముద్రణ	:	1976	-	1000 ప్రతులు
ద్వితీయ ముద్రణ	:	1977	-	2000 ప్రతులు
తృతీయ ముద్రణ	:	1982	-	2000 ప్రతులు
చతుర్థ ముద్రణ	:	1984	-	2000 ప్రతులు
పంచమ ముద్రణ	:	1987	-	2000 ప్రతులు
షష్ఠ ముద్రణ	:	1991	-	1000 ప్రతులు
సప్తమ ముద్రణ	:	1996	-	2000 ప్రతులు
అష్టమ ముద్రణ	:	2008	-	2000 ప్రతులు

(పునర్ముద్రణ)

మూల్యము : రూ. 30.00

ప్రతులకు :

శ్రీభాష్యకార సిద్ధాన్త పీఠమ్

1-4-2, జీయర్ మార్గ్,

సూర్యనారాయణ పురమ్,

అడ్డవంతెన దగ్గర, జువ్వలపాలెంరోడ్,

భీమవరమ్ - 534202, ప.గో.జిల్లా

ఫోన్ : 08816 - 227599

పాఠకులకు విజ్ఞప్తి

ఐహికాముష్మిక సుఖసంపదల నభిలషించు ప్రతి భక్తునకును తప్పక అనుసంధించ వలసినదియు, అనుష్ఠించవలసినదియును శ్రీభూదేవియొక్క అవతారమైన శ్రీఆండాళ్ తల్లిగారు ప్రసాదించిన తిరుప్పావై దివ్య ప్రబంధమున్ను, ధనుర్మాస వ్రతమున్ను అయియున్నవి.

దీని నెల్లరు నంతగా నాదరింపకపోవుట ఇట్టి మహత్తరమైన యీ ప్రబంధమును శ్రీఆండాళ్తల్లి వైభవమును, ఆ ప్రబంధమున తెలుపబడిన చేతన ప్రధాన కర్తవ్యములను తెలియకయేయనియు, తెలిసినచో అనునంధానానుష్ఠాపముల నందరును ఆదరించి యాచరింతురను నమ్మకముతో నీ ప్రబంధముయొక్క ప్రతిపదార్థ తాత్పర్యములతోపాటు అండాళ్తల్లి మాహాత్మ్యమును ఆమె అష్టోత్తరశత స్తోత్రనామావళిని, ఆమె స్తుతిని తెలుపు విశేషము లన్నిటినీచేర్చి యీ చిన్న కోశము రచింపబడి భక్తుల కందజేయ బడుచున్నది.

వేయేల । శ్రీఆండాళ్తల్లిని గురించియు, ఆమె దివ్యప్రబంధమును గురించియు, ఆమె కళ్యాణమును గురించియును నెరుంగవలసి నట్టియు, అనుష్ఠించ వలసినట్టియు విషయములు సమస్తమున్ను యీ గ్రంథమున అందరు నెరుంగునట్లు సులభ ఆంధ్రభాషలో వ్రాయబడినది.

ఐహికాముష్మిక సుఖోత్తర జీవితమును గడుపదలచిన వారలందరును యీచిన్న శ్రీకోశమును పరిశీలించి యనుష్ఠించి యాదరింతురని యాశించుచున్నాను.

తె.కం.గోపాలాచార్య స్వామివారు

విషయసూచిక

క్రమసంఖ్య	విషయము	పేజీ నెం.
1.	సాధారణ తనియలు (అర్థముతో)	1
2.	తిరుప్పావై తనియలు (అర్థముతో)	5
3.	ఆండాళ్ వైభవము	7
4.	తిరుప్పావై (ప్రతిపదార్థ తాత్పర్యములతో)	11
5.	ఆండాళ్ వాళ్తితిరునామములు	54
6.	తిరునక్షత్ర తనియలు, ఉపదేశరత్నమాల పాశురములు	55
7.	గోదాచతుఃశ్లోకి	56
8.	శ్రీ భూ పిరాట్టులతులన	57
9.	'గోదా' నామనిర్వచనము	59
10.	ఈ వ్రతనియమములు	62
11.	శ్రీగోదా అష్టోత్తర శతనామస్తోత్రమ్	65
12.	శ్రీగోదా అష్టోత్తర శతనామావళి	68
13.	తిరుప్పావై యందలి ఒక్కొక్క పాశురమునకు ముఖ్య తాత్పర్యము	71
14.	తిరుప్పావై పాశురములందలి కొన్ని పదములకు రహస్యార్థములు	73
15.	ఆధర్వణిక కృష్ణోపనిషత్తులోని విషయములు	77
16.	తిరుప్పావునకు ఉపనిషదర్థ సామ్యము	79
17.	గోదాకళ్యాణమ్ (సంస్కృత మూలం)	87

శ్రీమతే రామానుజాయ నమః

సాధారణ తనియన్లు

మణవాళ మహామునుల తనియన్ - నమ్బెరుమానానతిచ్చిరి

శ్రీశైలేశ దయాపాత్రం ధీభక్త్యాది గుణార్ణవమ్ ।
యతీన్ద్రప్రవణం వన్దే రమ్య-జామాతరం మునిమ్ ॥

టీకా

శ్రీశైలేశ : శ్రీశైలేశార్యుల యొక్క, దయా : కృపకు, పాత్రమ్ : పాత్రులును, ధీ : జ్ఞానము, భక్తి : ఈశ్వరుని యందనురాగము, ఆది : మొదలైన, గుణ : గుణములకు, అర్ణవమ్ : సముద్రమైనవారును, యతీన్ద్ర : యతిరాజులయందు, ప్రవణం : ప్రీతిగలవారునైన, రమ్యజామాతరం మునిమ్ : మణవాళమామునులను, వన్దే : సేవించుచున్నాను.

1. శ్రీశైలేశార్యులు – వీరు శ్రీమణవాళమామునులకు ఆచార్యులు, వీరికి తిరుమలై యాళ్వార్లు, తిరువాయ్మొళ్ళిప్పిళ్ళై అని తిరునామములు గలవు.

2. శ్రీమణవాళమామునులకు పెరియజీయరు, రమ్యజామాతృమునీంద్రులు, యతీన్ద్రప్రవణులు, అళ్ళగియమణవాళ జీయరు, కాన్తోపయంత్రులు, వరవరముని, వరయోగి, రామానుజన్ పొన్నడి యని తిరునామములు గలవు.

శ్రీరంగములో శ్రీగరుడ మంటపమున శ్రీరంగనాథునికెదుట శ్రీమణవాళమామునులు శ్రీభగవద్విషయము కాలక్షేపము సాయించుటయును శ్రీరంగనాథుడు విని ఆనందభరితుడై రంగనాథాచార్యులని పేరుగలిగిన నొకయర్చక బాలునిపై ఆవేశమువేత పై తనియను పఠించినందున నమ్బెరుమాళ్ళానతిచ్చిన తనియయని ప్రసిద్ధము.

తా॥ శ్రీశైలేశార్యులయొక్క దయకు పాత్రులగువారును, జ్ఞానభక్త్యాది గుణములకు సముద్రమునైనవారును, శ్రీయతిరాజుల యందు ప్రీతిగలవారునైన మణవాళమామునులను సేవించుచున్నాను.

శ్రీ గురుపరంపర తనియ - కూరత్తాళ్వారానతిచ్చిరి

లక్ష్మీనాథ సమారమ్భాం నాథయామున మధ్యమామ్ ।
అస్మదాచార్య పర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్ ॥

లక్ష్మీ : శ్రీ మహాలక్ష్మి యొక్క, నాథ : భర్తయగు నారాయణుని, సమారమ్భామ్ : ఆరంభమునందు గలిగినట్టియు, నాథ : శ్రీమన్నాథమునులు, యామున : శ్రీయాళ్వన్దారులను, మధ్యమామ్ : మధ్యమునందు గలిగినట్టియు, అస్మత్ : నాయొక్క, ఆచార్య : గురువులను, పర్యన్తామ్ : చివరయందు గలిగినట్టి, గురుపరమ్పరామ్ : ఆచార్యపఙ్క్తిని, వన్దే : సేవించుచున్నాను.

తా॥ శ్రీలక్ష్మీనాథుడైన శ్రీమన్నారాయణుని ఆదియందును, శ్రీమన్నాథమునులను శ్రీయాళవందారులను మధ్యయందును, స్వాచార్యుని చివరగను, గలిగిన గురుపరమ్పరపఙ్క్తిని సేవించుచున్నాను.

ఎమ్బెరుమానార్ తనియ - కూరత్తాళ్వారానతిచ్చిరి

యో నిత్యమచ్యుత పదామ్బుజ యుగ్మరుక్మ
వ్యామోహత స్తదితరాణి తృణాయమేనే ।
అస్మద్గురో ర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥

యః : ఏ భాష్యకారులు, నిత్యమ్ : నిరంతరము, అచ్యుత : ఆశ్రితులను విడువని శ్రియఃపతి యొక్క, పదామ్బుజ : పాదపద్మముల యొక్క, యుగ్మ : ద్వయమనెడు, రుక్మ : సువర్ణమునందు, వ్యామోహతః : విశేష ప్రేమవలన, తత్ : ఆ భగవచ్చరణ ద్వయముకంటె, ఇతరాణి : వ్యతిరిక్త విషయములను, తృణాయ : గడ్డిపోచవలె, మేనే : తలంచిరో, అస్మత్ : మాయొక్క, గురోః : ఆచార్యులైన, భగవతః : పూజ్యులైన, దయైకసిన్ధోః : కారుణ్యరత్నాకరులైన, అస్య : ఈ, రామానుజస్య : రామానుజులయొక్క, చరణౌ : తిరువడిగళ్ళను, శరణం : ఉపాయముగా, ప్రపద్యే : ఆశ్రయించుచున్నాను.

తా॥ ఎల్లప్పుడు శ్రియఃపతియొక్క పాదపద్మములయందు విశేష

ప్రావణ్యముచే, ఆ భగవచ్చరణద్వయముతప్ప యితర విషయములను అన్నింటిని విలువలేని గడ్డిపోచగ దలంచినవారును, మాయొక్క ఆచార్యులును, పూజ్యులును, కృపాసముద్రులును, అయిన శ్రీరామానుజులయొక్క తిరువడిగళ్ళను రక్షకముగా నాశ్రయించుచున్నాను.

నమ్మాళ్వార్ల తనియ – శ్రీయాళవన్దారానతిచ్చిరి

మాతాపితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్।
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామమ్
శ్రీమత్తదఙ్ఘ్రి యుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

మాతా : తల్లి, పితా : తండ్రి, యువతయః : యౌవ్వనస్త్రీలు, తనయాః : పుత్రులు, విభూతిః : ఐశ్వర్యము, సర్వమ్ : సమస్తమును, మత్ : నాయొక్క అన్వయానామ్ : వంశమందు బుట్టినవారికి, నియమేన : వేమముచే, యదేవ : ఏయాళ్వారులయొక్క పాదద్వంద్వమే(భవతి : అగుచున్నదో), ఆద్యస్య : మొదటివారైన, నః : నాయొక్క కులపతేః : ప్రపన్నజన కూటస్థులైన శఠకోపులయొక్క వకుళ : పొగడ పుష్పములచే, అభిరామమ్ : మనోహరమైన, శ్రీమత్ : కాంతి యుక్తమైన, తత్ : ఆ, అఙ్ఘ్రియుగళమ్ : పాదద్వయమును, మూర్ధ్నా : శిరస్సుచేత, ప్రణమామి: సేవించుచున్నాను.

తా॥ జననీ జనకులుగ, యౌవ్వనస్త్రీలుగ, పుత్రులుగ, ఐశ్వర్యంబులన్ని యును, మద్వంశజులకు నియమముచే నే యాళ్వారులయొక్క అఙ్ఘ్రిద్వయమగు చున్నదో, ఆ మొదటివారై మాయొక్క ప్రపన్నజనకూటస్థులై, పొగడపుష్పములచే మనోహరంబగు కాంతియుక్తమై ప్రకాశించు శఠకోపులయొక్క పాదద్వయమును శిరముచేత సేవించుచున్నాను.

ఆళ్వారుల తనియ – పరాశర భట్టరానతిచ్చిరి

భూతం సరశ్చ మహదాహ్వాయ భట్టనాథ శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్ ।
భక్తాఙ్ఘ్రిరేణుపరకాల యతీన్ద్రమిశ్రాన్ శ్రీమత్పరాఙ్కుశమునింప్రణతోఽస్మి నిత్యమ్॥

భూతమ్ : పూదత్తాళ్వారులను, 1. సరశ్చ : పొయ్గైయాళ్వారులను, మహదాహ్వాయ : పేయాళ్వారులను, 2. భట్టనాథ : బ్రాహ్మణోత్తములయిన పెరియాళ్వారులను, 3. శ్రీభక్తిసార : తిరుమళ్లిశై యాళ్వారులను, కులశేఖర : కులశేఖరాళ్వారులను, 4. యోగివాహాన్ : తిరుప్పాణాళ్వారులను, 5. భక్తాఙ్ఘ్రిరేణు: తొణ్డరడిప్పొడి యాళ్వారులను, 6. పరకాల : తిరుమంగై యాళ్వారులను, 7. యతీన్ద్రమిశ్రాన్ : పూజ్యులగు యతిరాజులను, శ్రీమత్ : కైంకర్యయుక్తులైన, పరాంకుశమునిమ్ : నమ్మాళ్వారులను, నిత్యమ్ : నిరంతరము, ప్రణతః : సేవించు వాడను, అస్మి : అగుచున్నాను.

తా॥ పూదత్తాళ్వారులను, పొయ్గైయాళ్వారులను, పేయాళ్వారులను, పెరియాళ్వారులను, తిరుమెళ్లిశైయాళ్వారులను, కులశేఖరాళ్వారులను, తిరుప్పాణాళ్వారులను, తొణ్డరడిప్పొడియాళ్వారులను, తిరుమంగైయాళ్వారులను, కైంకర్యయుక్తులైన నమ్మాళ్వారులను, పూజ్యులగు యతిరాజులను, నిరంతరము సేవించువాడ నగుచున్నాను.

1. పొయ్గై యను సరస్సునందవతరించినవారు. 2. భగవద్భక్తిచే ప్రసిద్ధి చెందినవారు. 3. సారమైన భక్తిగలిగినవారు. 4. శ్రీరంగనాథుని ఆజ్ఞవల్ల శ్రీలోకసారంగ మహామునులచే భుజముపై వేంచేపుచేసుకొని తమసన్నిధానమునకు వచ్చినందున యోగివాహనులని తిరునామము గలిగెను. 5. తాము భాగవతుల పాదధూళియను భావము గలవారు. 6. ఇతర మతములకు యమునివలె నుండువారు. 7. ఇతర మతములనెడి యేనుగులకు అంకుశము వంటివారు.

శ్రీ ఆండాళ్ తిరువడిగళే శరణమ్

తిరుప్పావై తనియన్లు

నీళాతుఙ్గ స్తనగిరితటీ సుప్తముద్బోధ్య కృష్ణమ్
పారార్థ్యం స్వం శ్రుతిశత శిర స్సిద్ధ మధ్యాపయన్తీ ।
స్వోచ్ఛిష్టాయాం స్రజినిగళితం యా బలాత్కృత్య భుఙ్క్తే
గోదా తస్యై నమ ఇదమిదం భూయ ఏవాస్తు భూయః ॥

నీళా : నప్పిన్నై పిరాట్టియొక్క, తుఙ్గ : ఉన్నతములైన, స్తన : స్తనములనెడి, గిరి : పర్వతములయొక్క, తటీ : ప్రదేశమందు, సుప్తమ్ : నిద్రపోవుచున్న, కృష్ణమ్ : కృష్ణుని, ఉద్బోధ్య : లేపి, స్వం : తనయొక్క, శ్రుతిశత : వేదసహస్రములయొక్క, శిరః : శిరస్సులయందు, సిద్ధ : ప్రసిద్ధమైయుండెడి, పారార్థ్యం : పారతంత్ర్యమును, అధ్యాపయన్తీ : నేర్పినదై, స్వ : తనచేత, ఉచ్ఛిష్టాయాం : ముడిచి విడువబడిన, స్రజి : పుష్పమాలికలయందు, నిగళితం : కట్టబడిన శ్రీకృష్ణుని, బలాత్కృత్య : బలాత్కరించి, యా గోదా : ఏఆండాళ్ళు, భుఙ్క్తే : అనుభవించెనో, తస్యై : ఆయాండాళ్ళు కొఱకు, ఇదమిదం : ఈ ఈ, నమః : నమస్కారము, అస్తు : అగుగాక; భూయః : తిరిగియు, అస్తు : అగుగాక !

తా॥ నీళాదేవియొక్క ఎత్తైన స్తనములనెడి పర్వతచరియలలో నిదురించు శ్రీకృష్ణుడను సింహమును లేపి అతనికి వేదాన్తములయొక్క సారాంశమైన "ఈ జీవుడు సర్వాత్మనా పరమాత్మ సొత్తే, అనగా పరతంత్రుడే" అనెడి కర్తవ్యార్థమును పాఠముగ చెప్పి, నేర్పి, తాను ధరించి విడచిన శేషమాలికలచే అతనిని బంధించి, బలవంతముగ అనుభవించిన శ్రీగోదాదేవికి పదే పదే ఇవే నా నమస్కారములు మరల మరల అగుగాక !

అన్నవయల్ పుదువై యాండాళ్, అరఙ్గఱ్కు
వన్ను తిరుప్పావై పల్ పదియం, ఇన్నిశైయాల్
పాడిక్కొడుత్తాళ్ నఱ్పామాలై, పూమాలై
శూడిక్కొడుత్తాళై చ్చొల్.

అన్నమ్ : హంసపక్షులతో గూడియున్న, వయల్ : వరిమళ్ళుగల, పుదువై : శ్రీవిల్లిపుత్తూరు నందుండెడు, ఆండాళ్ : ఆండాళ్ళు, అరఙ్గఱ్కు : నమ్పెరుమాళ్ళ విషయమై, వన్ను : అనుసంధించిన, తిరుప్పావై : తిరుప్పావైయను ప్రబంధమును, పల్ : ముప్పదియను లెక్కతోచేరిన,

పదియమ్ : పాశురములను, ఇన్ : భోగ్యమైన, ఇశైయాల్ : గానముచేతను, నల్ : మంచిదైన, పామాలై : పాటరూపమైనమాలను, పాడి : తాననుసంధించి, కొడుత్తాళ్ : ప్రసాదించినది. పూమాలై : పుష్పమాలికలను, శూడి : తాను (ముందు) ధరించుకొని, కొడుత్తాళై : పిదప పెరియ పెరుమాళ్ళయిన వటపత్రశాయికి సమర్పించిన యామెయునగు ఆండాళ్‌ను, శొల్ : అనుసంధింపుము.

తా॥ వయ్యారి నడకల హంసలు సంచరించు పంటపొలములచే చుట్టబడి ప్రకాశించు శ్రీవిల్లిపుత్తూరులో అవతరించిన శ్రీఆండాళ్ళు శ్రీరంగని కొరకుగాను తాను మనస్సులో భావించి "తిరుప్పావై" అను పేరుగల ముప్పది పాశురములను చక్కని రాగమాలికలుగ కూర్చి పాడి సమర్పించినది. అట్లే పూమాలికలను తాను ధరించి శ్రీవటపత్రశాయికి సమర్పించినది. అట్టి ఆండాళ్ళ శుభనామానుసంధానము గావింపుమా ఓ మనసా !

శూడిక్కొడుత్త శుడర్‌కొడియే ! తొల్‌పావై
పాడియరుళ వల్ల పల్‌వళైయాయ్ "నాడినీ
వేఙ్గడవఱ్కెన్నై విది" యెన్ఱ ఇమ్మాత్తమ్
నామ్ కడవా వణ్ణమే నల్గు.

శూడి : పుష్పముల నలంకరించుకొని, కొడుత్త : పెరుమాళ్ళకొసంగిన, శుడర్ : తేజస్సుతో గూడియున్న, కొడియే : బంగారపుతీగవలె నొప్పుచున్న ఓ గోదాదేవి ! తొల్ : అనాదియైన, పావై : తిరుప్పావు అను ప్రబంధమును, పాడి : గానరూపముగా ననుసంధించి, అరుళ : కృపచేయ, వల్ల : సమర్థురాలవై, పల్ : అనేక చిత్రసంయుక్తమైన, వళైయాయ్ : కంకణములు గలిగిన ఓ అమ్మా! నీ : నీవు, నాడి : (మన్మథుని) ఉద్దేశించి, వేఙ్గడవఱ్కు : తిరువేఙ్గడముడైయానుకు, ఎన్నై : (ఓ కామదేవా) నన్ను, విదియెన్ఱ : (నాయకినగునట్లు) ఏర్పరచుమనిన, ఇమ్మాత్తమ్ : ఈ మాటలను, నామ్ : అస్మదాదులు, కడవా : మీరకుండు నటువంటి, వణ్ణమే : ప్రకారమును, నల్గు : ప్రసాదింపుము.

తా॥ నీ యొక్క శేషమాలికలను తిరిగి భగవంతున కర్పించదగినంతటి తేజస్సుగల ఓ బంగారుతీగా ! ఇదివరలో జరిగిన చరితను "తిరుప్పావై" ప్రబంధముగ గానముచేసి, మమ్ముద్ధరించుటకే దివ్యకంకణమును దాల్చిన తల్లీ ! మన్మథుని గూర్చి 'ఓ కామదేవ ! వేంకటాచలపతితో నన్ను ప్రియపత్నినిగా కూర్చుమా !' అని నీవు గావించిన ప్రార్థనను నీ దాసులమగు మేమున్నూ దాటకుండునట్లు అనగా భగవత్ప్రేమ అతిశయించునటుల కటాక్షించుమా !

శ్రీ ఆండాళ్ వైభవము

కర్కటే పూర్వఫల్గున్యాం తులసీ కాననోద్భవామ్ ।
పాణ్డ్యే విశ్వమ్భరాం గోదాం వన్దే శ్రీరంగనాయకీమ్ ॥

పూర్వము త్రేతాయుగమున విదేహదేశమున మిథిలా నగరమున జనక మహారాజు యాగశాలను నిర్మించుటకు బంగారు నాగలితో భూమిని దున్నుచుండగా, ఆ భూమియందు శ్రీదేవియంశమున ఒక ఆడబిడ్డ కన్పించగా, ఆబిడ్డను తన పుత్రికగా భావించి 'సీత' యని తిరునామముంచి మిగుల గారాబముగా పెంచుచుండిరి. ఆ తీరున కలియుగమున పాణ్డ్యదేశమున శ్రియఃపతియై, శ్రీవైకుంఠ నికేతనుడై, నిత్యముక్తానుభావ్యుడై, నిరతిశయానంద యుక్తుడై వేంచేసియుండు శ్రీమన్నారాయణుడు మార్కండేయాది మహర్షుల ప్రార్థన ప్రకారము వటపత్రశాయియై అఖిల చేతనులకును సేవసాయించుచు దేంచేసియున్న దివ్యదేశమైన శ్రీవిల్లిపుత్తూరున నందనవనమున పెరియాళ్వారు(అను మహాత్ములు) తిరుత్తుళాయికి పాదులను అమర్చుటకు మట్టిని త్రవ్వుచుండగా ఆ భూమియందు భూదేవియంశమున శ్రీఆండాళ్ అయోనిజయై కలి 97 నళ సంవత్సరము ఆషాఢమాసమున శుద్ధచతుర్దశీ మంగళవారము పుబ్బ నక్షత్రముతో కూడియున్న శుభదినమందు అవతరించగా ఆ బిడ్డను ఆళ్వారు తమ పుత్రికగా భావించి "గోదా"యని తిరునామముంచి అతి గారాబముతో పెంచుచూ వచ్చిరి. పిదప గోదాదేవికి ఆళ్వార్లు పంచసంస్కారంబులు జేసి బ్రహ్మజ్ఞానము నుపదేశించిరి.

గోదాదేవియు బాల్యప్రాయమునందే పెరుమాళ్ళయందు మిక్కిలి భక్తిగలిగి సదా వారి మహిమలను దలంచుచు పాడుచు, పెరియాళ్వారు వటపత్రశాయికి జేయు పుష్పకైంకర్యమున మిగుల ప్రావణ్యముతో తోడ్పడుచుండెడిది. అనుదినము విష్ణుచిత్తులు వడపెరుంకోయిల్ పెరుమాళ్ళకు నమర్పించుటకు కట్టియుంచియుండు పుష్పమాలికలను వారింటలేని సమయమందు గోదాదేవి ధరించుకొని "పెరుమాళ్ళకు భార్యనగుటకు తగుదునా?" యని తనసౌందర్యమును నిలువుటద్దమునందు చూచుకొని మరల ఆ మాలికలను బుట్టలో నుంచుచుండెడిది. ఇట్లుండగా నొకనాడు

పెరియాళ్వారు గోదాదేవి పుష్పమాలను ధరించుటను గాంచి మిగుల కోపగించుకొని యానాడు పెరుమాళ్ళకు పుష్పములను సమర్పించలేదు. ఆనాటిరాత్రి వటపత్రశాయి విష్ణుచిత్తులకు స్వప్నమందు సేవసాయించి "వేడెందులకు పుష్పములను సమర్పించలేదు" అని యడుగగా వారు తమపుత్రిక చేసిన అకృత్యమును విన్నవించిరి. పెరుమాళ్ళు "ఆమె ధరించియున్న పుష్పములే మాకు విశేషపరిమళములనిచ్చునవి, ఇకపై అటులవే చేయుడు" అని యానతిచ్చి అంతర్ధానమైరి. వెంటనే విష్ణుచిత్తులు నిదురమేల్కొని గోదాదేవిని పరమప్రీతితో యాలింగనము చేసుకొని "పిన్నైకొల్ ! నిలమామగళ్కొళ్ ! తిరుమామగళ్ కొల్ ! పిరందిట్టాళ్ – శ్రీదేవియో ! భూదేవియో! నీళాదేవియో ! ఈ రూపమున అవతరించిరి" అని పొగడి ఎన్నై ఆండాళ్ ! "నన్నేలుట కవతరించిన తల్లీ !" అని మిగులు ప్రపత్తి జేసిరి. ఈ కారణమువేత అమెకు "ఆండాళ్" అనియు, మాధవునికిగాను కట్టిన పుష్పహారములను ముందు తాను ధరించి పిదప పెరుమాళ్ళ కొసగినందున "శూడికొడుత్త నాచ్చియార్" అనియు తిరునామములు ప్రసిద్ధమాయెను.

శూడికొడుత్త నాచ్చియారు పెరుమాళ్ళయందే విశేష భక్తిగలదై వారి విశ్లేషమును సహింపజాలక మిగుల కృశించినది. తొల్లి ద్వాపరయుగమున శ్రీకృష్ణుని విశ్లేషమునకు తాళజాలక గోపికలు ఎట్లు కాత్యాయనీ వ్రతముమ, కామ భజనాదులను జేసి శ్రీకృష్ణుని పొందిరో, అట్లు ఆండాళ్ళు శ్రీవిల్లిపుత్తూరును గోకులము (తిరువాయిప్పాడి) గను, తిరుముక్కళ తీర్థమును క్షీరసాగరముగను, వటపత్రశాయి సన్నిధిని నందగోపుని తిరుమాళిగగామ, వటపత్రశాయిని శ్రీకృష్ణునిగాను, ఆ యూరిలోనున్న స్త్రీలను బాలికలను గోపికాస్త్రీలనుగాను, తనను నాగోపికలలో నొక్కతెగాను భావించి "మార్గళినీరాట్టమను" నోము నోచి "తిరుప్పావై" "నాచ్చియార్ తిరుమొళ్ళి" అను రెండు ప్రబంధముల నానతిచ్చి వాటిమూలముగ తన యభినివేశ మును తన యభిలాషను సర్వేశ్వరునికి విజ్ఞాపనము చేసినది.

ఇట్లుండగా గోదాదేవికి యౌవ్వన మంకురించెను. ఈమెకు తగిన వరుడు దొరకనందున విష్ణుచిత్తులు మిగుల చింతించి ఒకనాడు ఆండాళ్ళను పిలిచి, "గోదా!

నీకెవరిని పెండ్లియాడుట కిష్టమున్నది?" అని యడుగగా, ఆమె "నాయనా ! మనుష్యులకు భార్యయై జీవించియుండజాలను" అనగా, భట్టర్ పిరాన్ "మరెవ్వరిని వివాహమాడెదవు" అని యడుగగా గోదాదేవి "పెరుమాళ్ళను పెండ్లిజేసికొనెదను" అని చెప్పిరి. దానిని విని విష్ణుచిత్తులు "నూటయెనిమిది తిరుపతులుగదా ! వీరిలో ఎవరిని వరించెదవు? " అని యడుగగా ఆండాళ్ళు "నాయనా ! వారి వైభవములను దెలుపుడు" అని వినయముతో నడిగెను.

అంత పెరియాళ్వార్లు నూటయెనిమిది ఎమ్బెరుమానుల వైభవములు విన్నవించుచు రాగా ఆండాళ్ళుకు ఉత్తరమధురయందు వేంచేసియుండు శ్రీకృష్ణుని వైభవములను వినగా సంతోషముచే నొడలు ఝల్లుమని పులకరించెను, శేషాద్రియందు శ్రీనివాసుల వైభవము వీనులవిందుగా నుండెను, తిరుమాలిరుంశోలై యందు వేంచేసియుండు అళ్గగర్‌యొక్క సౌందర్య వైభవము వినగా ముఖము ప్రకాశించెను, శ్రీరంగమున నుండు శ్రీరంగేశుని వైభవాతిశయములు చెవినిబడగా మితిలేని సంతోషము బొందెను. అప్పుడు నూటయెనిమిది ఎమ్బెరుమానులు ప్రత్యక్షమైరి. ఆండాళ్ళు వారిని తన జ్ఞానవేత్రములవల్ల సేవించి శ్రీరంగనాథునే వరించెను.

భట్టర్‌పిరాన్, అర్చారూపుడగు శ్రీరంగనాథుడు ఆండాళ్ళును అంగీకరించునా యని మిగుల చింతించిరి. ఒకనాడు ఆళ్వారుల స్వప్నమందు శ్రీరంగనాథుడు సేవసాయించి "నీ పుత్రికను నేను పాణిగ్రహణము జేసికొనెదను" అని యానతిచ్చి అంతర్ధానముజెంది తమసన్నిధి పరిజనముల స్వప్నమందు సేవయొసంగి "మీరందరును సకల మంగళవాద్యములతోను ఛత్రచామరాదులతోను శ్రీవిల్లిపుత్తూరునకు పోయి నవరత్నఖచితమైన నా పల్లకియందు ఆండాళ్ళవెక్కించుకొని తీనుకురావలయును" అని యాజ్ఞ యొనంగెను. అంత సన్నిధి వరిజనములు శ్రీవిల్లిపుత్తూరునకు పోయి పెరియాళ్వారునకు శ్రీరంగేశుని నియమనమును (శ్రీరంగధాముని యాజ్ఞను) విన్నవించి వారి యనుమతి బొంది శ్రీరంగమునకు ప్రయాణమైరి.

ఈ వృత్తాంతమును భట్టర్‌పిరాన్ శిష్యులైన పాండ్యదేశ రాజగు వల్లభదేవరాయుడు విని మిగులు సంతోషించి శ్రీవిల్లిపుత్తూరునుండి శ్రీరంగమునకు పోవుమార్గము(రాజబాట) నందు మంచినీరు చల్లి తోరణములు కట్టించి పూలపందిళ్ళు వేయించి అరటిమానులను కట్టి చతురంగ బలముతో ఆళ్వారులతో వేంచేసిరి. అపుడు "గోదాదేవి వేంచేసిరి, చూడికొడుత్తనాచ్చియార్ వేంచేసిరి, ఆండాళ్ వేంచేసిరి, తిరుప్పావై పాడినదేవి వేంచేసిరి, విష్ణుచిత్తాత్మజ వేంచేసిరి" యని ప్రజలు ఘోషించిరి. శ్రీరంగమును జేరి శ్రీరంగనాథుని సేవింపగా వారి దివ్యసౌందర్యము ఇనుమును అయస్కాంతము లాగుకొనినట్లు ఆండాళ్ళను ఆకర్షించెను. సమస్త జనులు చూచుచుండగా ఆండాళ్ళు లలాటమునందు కస్తూరితిలకము ప్రకాశించ కాళ్ళయందలి అందెలు శబ్దించి హస్తములందలి కంకణములు గలగలమన హంసగతిలో నడచి నాగపర్యఙ్కమును త్రొక్కి శ్రీరంగనాథుని జేరి వారి తిరువడిగళ్ళయందు అంతర్భవించిరి.

అంత పెరియాళ్వారు మిగుల శోకించి శ్రీరంగనాథునిచే ఓదార్చబడి వారి యనుజ్ఞబడసి శ్రీవిల్లిపుత్తూరునకు వేంచేసి యెప్పటివలె వటపత్రశాయికి పుష్పకైంకర్యము చేయుచుండిరి.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీఆండాళ్ సాయించిన

తిరుప్పావై

(ప్రతిపద టీకా తాత్పర్య సహితము)

అవ. మొదటి పాశురము : ఈనోమునకు కాలము అనుకూలించి వచ్చినదిగదా యని ఆ కాలమును కొనియాడుచున్నారు.

❀ మార్గళ్ త్తిజ్గళ్ మదినిఱైన్ద నన్నాళాల్
నీరాడప్పోదువీర్ పోదుమినో నేరిళైయీర్❀
శీర్మల్ గుమ్ ఆయ్ప్పాడి శెల్వచ్చిఱుమీర్గాళ్ !
కూర్వేల్ కొడున్దొళ్ళిలన్ నన్దగోపన్ కుమరన్❀
ఏరార్న్దకణ్ణి యశోదై యిళశ్జిజ్గమ్❀
కార్ మేని చ్చజ్గణ్ కదిర్ మదియమ్బోల్ ముగత్తాన్❀
నారాయణనే నమక్కే పఱై తరువాన్❀
పారోర్ పుగళ్ప్పడిన్దేలో రెమ్బావాయ్ 1

మార్గళ్ : మార్గశిరమను, తిజ్గళ్ : మాసమునందు, మది : చంద్రునిచేత, నిఱైన్ద : పూర్ణమైన, నన్నాళాల్(నల్ నాళ్ అల్) : మంచిదినములుగదా !, నేర్ : విలక్షణమైన, ఇళైయీర్ : ఆభరణములు గలవారలై, శీర్ : ఐశ్వర్యముచేత, మల్గుమ్ : సమృద్ధమైన, ఆయ్ప్పాడి : గోకులమందు, శెల్వ : కైంకర్యసంపత్తుగల, శిఱుమీర్ గాళ్ : బాలికలారా, కూర్ : పదునైన, వేల్ : బల్లెముతో, కొడున్దొళ్ళిలన్ : (కృష్ణునకు అపదను శంకించి) కౄరవ్యాపారములను వేయు, నన్దగోవన్ : శ్రీనన్దగోపునియొక్క, కుమరన్ : కుమారుడున్నూ, ఏర్ : సౌందర్యముచేత, అర్న్ద : సంపూర్ణమైన, కణ్ణి : నేత్రములుగల, యశోదై : యశోదపిరాట్టికి, ఇళశ్జిజ్గమ్ : బాలసింహమైన వాడును, కార్ : మేఘమువంటి, మేవి : శరీరమును, శెజ్గణ్ : ఎఱ్ఱనినేత్రములతో, కదిర్ : సూర్యునితోను, మదియమ్ : చంద్రునితోడను, పోల్ : సమానమైన, ముగత్తాన్ : ముఖమండలమును గలవాడును అగు, నారాయణనే : సర్వస్వామియైన

కృష్ణుడే, నమక్కే : ఇతరములు కోరని మనకే, పఱై : కోరిన పరికరమును, తరువాన్ : ప్రసాదించును, (గాన) పారోర్ : లోకులు, పుగళ్ళ : పొగడునట్లు, ఎమ్ : మనయొక్క, పావాయ్ : నోమునన్ను, పడిన్ద్ : పాల్గొని, నీరాడ : తీర్థమాడుటకు, పోదువీర్ : వచ్చుకోరిక గలవారు, పోదుమినో : రండు, ఏల్ఓర్ : పాదపూరణము.

తా॥ సంపదచేత పరిపూర్ణమై యొప్పుచున్న గోకులమున నిత్యవాసము చేయుచున్న, విలక్షణమైన ఆభరణ సంపత్తుగల బాలికలారా ! పదునైన బల్లెము చేతబూని శ్రీకృష్ణునికి కీడుచేయుటకువచ్చు క్షుద్రజంతువుల మీదనైనను ఆగ్రహించి క్రూరవ్యాపారములుచేయు శ్రీనందగోపునికి పుత్రుడై, సౌందర్యముచే పూర్ణమైన కన్నులతో నొప్పుచున్న యశోదపిరాట్టికి సింహకిశోరమై, మేఘమును పోలిన నల్లని శరీరము, ఎర్రని నేత్రములతో చంద్రసూర్యులను పోలిన తిరుముఖ మండలమునుగల శ్రీకృష్ణుడైన నారాయణుడే అనన్య ప్రయోజనలమైన మనకే పురుషార్థ ప్రదాయి గావున లోకమునందుండు వారందరు కీర్తించునట్లు మనము నోమునందు అవగాహించి తమతమ సంసార తాపములను తీర్చుకొనుట కొఱకు మార్గశిర మాసమందు, పూర్ణచంద్రునిచే నొప్పుచున్న మంచిదినమునందు తీర్థమాడ నిచ్ఛగల వారందరును రండని శ్రీవిల్లిపుత్తూరు నివాసినియైన శ్రీగోదాదేవి తక్కిన గోపికలను(శ్రీవిల్లిపుత్తూరునందుండు స్త్రీలను) శ్రీకృష్ణ సంశ్లేషమునకై పిలుచుచున్నారు.

అవ. మొదటి పాశురమందు, ప్రాప్య(పొందదగినది) ప్రాపక (పొందించునది) అధికారి(పొందుచేతనుని) స్వరూపములను తెలియజేసిరి. ఇందు అట్టి అధికారి చేయవలసిన కృత్యములను తెలుపుచున్నారు.

వైయత్తువాళ్ వీర్‌గాళ్ ! నాముమ్ నమ్పావైక్కు
శెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో, పాఱ్కడలుళ్
పైయత్తుయిన్ఱ పరమనడిపాడి
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి
మైయిట్టెళుదోమ్ మలరిట్టు నామ్ ముడియోమ్

శెయ్యాదన శెయ్యోమ్ తీక్కుఱళై చ్చెన్ఱోదోమ్
ఐయముమ్ పిచ్చైయుం ఆన్దనైయుం కైగాట్టి
ఉయ్యుమారెణ్ణి ఉగన్దేలో రెమ్బావాయ్. 2

వైయత్తు : భూమియందు, వాళ్‌వీర్‌గాళ్ : సుఖించువారలారా ! నామమ్: మనము, నమ్ : మనయొుక్క, పావైక్కు : నోమునకు, శెయ్యుం : చేయవలస్సిన, కిరిశైగళ్ : క్రియలను, కేళీరో : వినుడు, పార్కడలుళ్ : క్షీరసముద్రమునందు, పైయత్తుయిన్ఱ : మెల్లగ నిదిరించుచున్న, పరమన్ : సర్వాధికుడైన శ్రియఃపతియొుక్క, అడి : పాదములను, పాడి : ప్రీతితోగానము చేసియు, ఉయ్యుం : ఉజ్జీవించునట్టి, ఆఱు : విధమును, ఎణ్ణి : తలంచి, ఐయముమ్ : పేదలకు దానములు, పిచ్చైయుం: పూజ్యులకు భిక్షము, ఆన్దనైయుయ్ : శక్తికొలది, కైకాట్టి : చేయిచూపి(ఇచ్చి), నెయ్ : నేతిని, ఉణ్ణోమ్ : భుజింపము, పాల్ : పాలను, ఉణ్ణోమ్ : భుజింపము, నాట్కాలే : ప్రాతఃకాలమున, నీరాడి : స్నానముచేసి, మైయిట్టు : కాటుకపెట్టి, ఎళుతోమ్ : అలంకరించుకొనము, మలర్ : పుష్పములను, ఇట్టు : పెట్టుకొని, నామ్ : మేము, ముడియోమ్ : కురులను ముడువము, శెయ్యాదన : పెద్దలు చేయని వనులను, శెయ్యోమ్ : ఆచరింపము, తీ : కటువైన, కురళై : భాషణములను(చాడీలను), శెన్ఱు : పోయి, ఓదోమ్ : చెప్పము.

తా॥ భూమియందు సుఖించదలచిన భాగ్యవంతులారా ! మననోమునకు చేయదగిన కృత్యములను మేము చెప్పెదము వినుడు. ఈ నోమునందు యోగ్యులైనవారి విషయమందును, సన్యాసులు బ్రహ్మచారులు వీరల విషయ నుందును శక్తికొలది దానాదులు చేసి, ఉజ్జీవించునట్టి ప్రకారములను తెలుసుకొని సంతోషించి, ప్రాతఃకాలమున లేచి, స్నానాద్యనుష్ఠానములను తీర్చుకొని, క్షీర సముద్రమునందు మెల్లగా యోగనిద్ర జేయుచున్న సర్వాధికుడైన శ్రియఃపతి తిరువడిగళ్ళ ననుసంధించి, భోగ్యాంతరములైన పాలను నేతిని భుజింపము. కాటుక చేత మేముగ నలంకరించుకొనము. పుష్పములను పెట్టుకొని కురులను ముడుచు కొనము. చేయదగని కార్యములను చేయము. క్రూరమైన మాటలను చెప్పము.

అవ. మూడవ పాశురమున తామనుష్ఠించు నోమునకు అనుమతి నిచ్చినవారికి గలుగు ఫలములను వివరించుచున్నారు.

❀ ఓజ్గియులగళన్ద ఉత్తమన్ పేర్పాడి
నాజ్గళ్ నమ్పావైక్కు చ్చాత్తి నీరాడినాల్
తీజ్గిన్ఱి నాడెల్లామ్ తిజ్గళ్ ముమ్మారిపెయ్దు
ఓజ్గు పెరుం శెన్నెలూడు కయలుగళ
పూజ్గువళై ప్పోదిల్ పొరివణ్డు కణ్పడుప్ప
తేజ్గాదే పుక్కిరున్దు శీర్ త్తములై పత్తి
వాజ్గ, కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్ పెరుమ్పశుక్కళ్
నీజ్గాద శెల్వమ్ నిఱైన్దేలో రెమ్పావాయ్. 3

నాజ్గళ్ : మనము, నమ్ : మనయొక్క, పావైక్కు : వ్రతముకొఱకు, ఓజ్గి : బాగుగపెరిగిపోయి, ఉలగు : లోకములను, అళన్ద : కొలచిన, ఉత్తమన్ : పురుషోత్తముని, పేర్ : తిరునామమును, పాడి : అనుసంధించి, చాత్తి : నోము నెపమునుచెప్పి, నీరాడినాల్ : తీర్థమాడినట్లయిన, తీజ్గు : దుర్భిక్షము(అతివృష్టి, అనావృష్టి దోషములు), ఇన్ఱి : లేక, నాడెల్లామ్ : దేశమంతయు, తిజ్గళ్ : మాసమునకు, ముమ్మారి : మూడువర్షములు, పెయ్దు : వర్షించి, ఓజ్గి : ఉన్నతమైన, పెరుంశెన్నెల్ : సమృద్ధిగల సస్యములయొక్క, ఊడు : మధ్యప్రదేశమందు, కయల్ : మత్స్యములు, ఉగళ్ : త్రుళ్ళుచుండగా, పూమ్ : మనోహరమైన, కువళై : కలువలుఅను, పోదిల్ : పుష్పములందు, పొఱి : కాంతిగల, వణ్డు : తుమ్మెదలు, కణ్పడుప్ప : నిదురించగ, పుక్కు : గోశాల ప్రవేశించి, తేజ్గాదే : చలించక, ఇరున్దు : కూర్చుండి, శీర్త : బలసిన, ములై : పశువుల పొదుగులను, పత్తి : పట్టుకొని, వాజ్గ : పిండగా, వళ్ళల్ : ఔదార్యముగల, పెరుమ్ : (గొప్పవైన) శ్రేష్ఠమైన, పశుక్కళ్ : పశువులు, నీజ్గాద : ఎడతెగిన, శెల్వమ్ : ఐశ్వర్యము, నిఱైన్దు : సంపూర్ణమగునట్లు, కుడమ్ : కుండలను, నిరైక్కుమ్ : నింపును.

తా॥ బలిచక్రవర్తి నుండి దానము పొందగలిగిన సంతోషముచే

ఆకాశమంతటను పెరిగిపోయి లోకములను కొలచిన పురుషోత్తముని(దివ్య చరణారవిందముల) నామములనుపాడి, మనమంతా ఈ తిరుప్పావై వ్రతమనుపేర స్నానములాచరించినచో దుర్భిక్షము కలుగక దేశమంతటను నెలకు మూడు వర్షములు కురియును. పంటచేలన్నియు త్రివిక్రమునివలె పెరిగి సస్యముల మధ్యములలో బలిసిన చేపలు త్రుళ్ళిపడుచుండ, సుందరములగు కలువలలోని తేనెలారగించిన తుమ్మెదలు మత్తుగ నిదురించుచుండ, తమ సమృద్ధిని చాటుకొనునవిగ నగును, మరి యిక గోసమృద్ధి విషయమందురా ! గోశాలలో ప్రవేశించి స్థిరముగ కూర్చొని బలిసిన పొదుగులనంటగనే కుండలవేకములను పాలతో నింపు ఔదార్యము గలవిగ గోవులు తయారగును. ఎంత అనుభవించినా తరగని ఐశ్వర్యము లభించును. కనుక ఈ వ్రతము నందరమూ ఆచరింతము.

అవ. నాలుగవ పాశురమున వర్షమునకు రాజగు పర్జన్యుడు గోపీజన సహితమగు గోష్ఠియందు సేవను చేయుటకు యత్నింపగా, ఆ గోపికాస్త్రీలు ఈ రీతిగా ప్రవర్తింపవలయునని ఆ పర్జన్యుని నియమించుచున్నారు.

ఆళ్ళిమళైక్కణ్ణా ! ఒన్ఱు నీకైకరవేల్
ఆళ్ళియుళ్ పుక్కు ముగన్దు కొడు ఆర్తేఱి*
ఊళ్ళిముదల్వ నుఱువమ్పోల్ మెయ్‌కఱుత్తు*
ప్పాళ్ళియన్తోళుడై పఱ్పనాబన్ కైయిల్*
ఆళ్ళిపోల్‌మిన్ని వలమ్బురిపోల్ నిన్ఱదిరన్దు*
తాళాదే శార్‌ఙ్గ ముదైత్త శరమళైపోల్*
వాళ్ళవులగినిల్ పెయ్‌దిడాయ్, నాఙ్గళుమ్
మార్గళ్ళినీరాడ మగిళ్‌న్దేలో రెమ్బావాయ్. 4

ఆళ్ళి : గంభీరమైన, మళై : వర్షమునకు, కణ్ణా : నిర్వాహకుడవైన పర్జన్యుడా, నీ : నీవు, ఒన్ఱుమ్ : కొంచెమైనను, కైకరవేల్ : వెనుదీయకుము, ఆళ్ళియుళ్ : సముద్రములో, పుక్కు : ప్రవేశించి, ముగన్దుకొడు : జలపానముచేసి, ఆర్తు : గర్జన చేసి, ఏఱి : ఆకాశమునకెగసి, ఊళ్ళి : కాలము మొదలగువాటన్నిటికి,

ముదల్వన్ : కారణభూతుడైన సర్వేశ్వరుని, ఉరువమ్బోల్ : తిరుమేనివలెవే, మెయ్ : దేహమును, కఱుత్తు : నలుపుచేసుకొని, పాళ్ళి : విశాలమైన, అమ్ : సుందరమైన, తోళ్ : భుజములు, ఉడై : గల, పఱ్పనాబన్ : పద్మనాభునియొక్క కైయిల్ : కుడిహస్తమందలి, ఆళ్ళిపోల్ : చక్రమువలెవే, మిన్ని : మెఱిసి, వలమ్బురిపోల్ : ఎడమహస్తమందున్న శంఖమువలె, నిన్ఱు : నిలచి, అదిర్న్దు : ధ్వనిచేసి, శార్ఙ్గమ్ : శ్రీశార్ఙ్గముచే, ఉదైత్త : విడువబడిన, శరమళైపోల్ : బాణవర్షమువలె(కఠినముగాకాక), ఉలకినిల్ : లోకమందుండువారలు, వాళ్ళి : సుఖించునటుల, నాఙ్గళుమ్ : మేమును, మగిళ్న్దు : సంతోషించి, మార్గళ్ళి : మార్గశిర మాసమందు, నీరాడ : తీర్థమాడుటకొఱకును, తాళాదే : తామసించక (తక్షణమే), పెయ్దిడాయ్ : వర్షింపుము.

తా॥ గంభీరమైన వర్షమునకు నిర్వాహకుడవైన ఓ పర్జన్యుడా ! నీ ఔదార్యమును కొంచెమైనను మార్చకుండ నీవు సముద్రములో ప్రవేశించి జలమును నిండుగత్రాగి గర్జనచేసి కెగసిఆకాశమండలమున కాలోపలక్షిత సకల పదార్థములకు కారణభూతుడైన సర్వేశ్వరుని తిరుమేనివలె దేహమును నలుపు చేసుకొని, విశాలములైన, సుందరములైన భుజములుగల పద్మనాభునియొక్క కుడిహస్తమందున్న చక్రమువలెనే మెఱసి, ఎడమ హస్తమందున్న శంఖమువలెనే నిలచి గర్జించి, శ్రీశార్ఙ్గముచే విడువబడిన బాణవర్షమువలె లోకమందుండు వారు సుఖమును బొందునట్లు, మేమును మార్గళిమాసమందు సంతోషించి తీర్థమాడుట కొఱకును తామసించక వెంటనే వర్షమును వర్షింపుమా యని ఆండాళ్ళమ్మగారు గోపికలతో గూడి వరుణుని నియమించుచున్నారు.

అవ. గోపికాస్త్రీలలోనొకతె "మనమెంతో పాపములుచేసియున్నాము. ఆ పాపములు మనముజేయు కార్యమునకు అడ్డుపడవా?" అని యడుగగా ఆండాళ్ళమ్మగారు మనము భగవన్నామ సంకీర్తనము జేసిన ఘనపాపములు అగ్నియందుబడిన దూదివలె భస్మమైపోవునని ఈ పాశురముచేత నానతిచ్చుచున్నారు.

మాయనై మన్ను వడమదురై మైన్దనై
తూయ పెరునీర్ యమునై తుఱైవనై
ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కై
తాయైక్కుడ ల్విళక్కం శెయ్ద దామోదరనై
తూయోమాయ్ వన్దు నామ్ తూమలర్ తూవిత్తొళుతు
వాయినాల్పాడి మనత్తినాల్ శిన్దిక్క
పోయపిళ్ళైయుమ్ పుగుదరువా నిన్ఱనవుమ్
తీయినిల్ తూశాగుం శెప్పేలో రెమ్బావాయ్ 5

మాయనై : ఆశ్చర్యగుణ చేష్టితములు గలవానిని, మన్ను : నిత్య భగవత్సమ్బంధముగల, వడమదురై : ఉత్తరమధురకు, మైన్దనై : నిర్వాహకుని, తూయ : పరిశుద్ధమైన, పెరునీర్ : అగాధజలము కలిగియున్న, యమునై తుఱైవనై : యమునానదియొక్క గట్టును(తనకు వాసస్థానముగా) గలవానిని, ఆయర్ : గోపాలురయొక్క, కులత్తినిల్ : కులమునందు, తోన్ఱుమ్ : ప్రకాశించుచున్న, మణివిళక్కై : మంగళదీపమైన వానిని, తాయై : యశోదపిరాట్టియొక్క, కుడల్ : గర్భమును, విళక్కం శెయ్ద : ప్రకాశింప జేసిన, దామోదరనై : త్రాటితోకట్టబడిన ఉదరముగల శ్రీకృష్ణుని, నామ్ : మనము, తూయోమాయ్ : పరిశుద్ధులమై, వన్దు : వచ్చి, తూమలర్ : పరిశుద్ధమైన పుష్పములను, తూవి : సమర్పించి(చల్లి), తొళుతు : అంజలి జేసి, వాయినాల్ : నోటిచే, పాడి : స్తోత్రముజేసి, మనత్తినాల్ : మనస్సుచే, శిన్దిక్క : ధ్యానించినయెడల, పోయపిళ్ళైయుమ్ : పూర్వాఘములును, పుగుదరువా నిన్ఱనవుమ్ : ఉత్తరాఘములును, తీయినిల్ : అగ్నియందుంచిన, తూశు : దూదివలెనే, ఆగుమ్ : అగునుగాక, ఏలు : ఓ సఖులారా! ఓర్ : విమర్శించి, ఎమ్బావాయ్ : మామాట(ననుసరించి), శెప్పు : సర్వేశ్వరుని తిరునామములను చెప్పుడు.

తా॥ స్థిరకీర్తి జెందిన ఉత్తరమధురయందు శ్రేయోంశములుగల శిశువై ఆశ్చర్యగుణచేష్టితములు గలవాడును, పరిశుద్ధమై యొప్పుచున్న యమునానది గట్టున

విహరించువాడును, గోపాలకులమునకు మణిమయదీపమై విలసిల్లువాడును, యశోదపిరాట్టి గర్భమును ప్రకాశింపజేసిన దామోదరుడను తిరునామము గలవాడునైన సర్వేశ్వరుని సన్నిధికి మనము శుచిగావచ్చి, సువాసనగల పుష్పములను సమర్పించి, అంజలి జేసి వాక్కుచే వాని కల్యాణగుణముల ననుసంధించి, మనస్సుచే ధ్యానము చేసినట్లయిన మనయొక్క పూర్వాఘములును, ఉత్తరాఘములును అగ్నియందుబడిన దూదివలె నమసిపోవును గాన వాని తిరునామముల ననుసంధింపుడని గోపికాస్త్రీలను ఆండాళ్ళమ్మగారు నియమించుచున్నారు.

అవ. భగవద్విషయమునకు క్రొత్తదియు నీనోముయొక్క పద్ధతిని తెలియనట్టి స్త్రీని ఆండాళ్ళమ్మగారు లేపుచున్నారు.

పుళ్ళుమ్ శిలమ్బినకాణ్ పుళ్ళరైయన్ కోయిలిల్
వెళ్ళైవిళిశజ్గిన్ పేరరవమ్ కేట్టిలైయో
పిళ్ళాయ్ ! ఎళున్దిరాయ్ పేయ్ములై నంజుండు,
కళ్ళచ్చగడమ్ కలక్కళియ క్కాలోచ్చి
వెళ్ళత్తరవిల్ తుయిలమర్న్ద విత్తినై
ఉళ్ళత్తుక్కొణ్డు మునివర్గళుమ్ యోగిగళుమ్
మెళ్ళవెళున్దు అరియెన్ద పేరరవమ్
ఉళ్ళం పుగున్దు కుళిర్న్దేలో రెమ్బావాయ్. 6

పుళ్ళుమ్ : పక్షులు, శిలమ్బినకాణ్ : ఎగిరి పోవుచున్నవి చూడు, పుళ్అరయన్ : పక్షిరాజైన గరుత్మంతునికి, కో : స్వామియైన సర్వేశ్వరునియొక్క, ఇలిల్ : కోవెలయందు, వెళ్ళై : తెల్లనైన, విళి : అందరిని పిలుచుటకు ఘోషించెడి, శజ్గిన్ : శంఖముయొక్క, పేరరవమ్ : గొప్పధ్వనిని, కేట్టిలైయో : వినలేదా, పిళ్ళాయ్ : చిన్నదానా ! ఎళున్దిరాయ్ : లేచిరా, పేయ్ : పూతనయొక్క , ములై : స్తనములయందున్న, నఞ్జు : విషమును, ఉణ్డు : ప్రాణముతో ఆరగించి, కళ్ళమ్ : వంచనబుద్ధితో, శగడమ్ : బండిరూపమై వచ్చిన శకటాసురుని, కలక్కళియ : కీళ్ళసంధులు సడలేట్టుగా, కాలోచ్చి : పాదములనుచాచి, వెళ్ళత్తు : క్షీరసముద్రమునందు, అరవిల్ : శేషునిమీద, తుయిల్ : యోగనిద్రతో,

అమర్న్ద : అమరియున్న, విత్తినై : జగత్కారణభూతుడైన సర్వేశ్వరుని, ఉళ్ళత్తు : మనస్సునందు, కొణ్డు : ఉంచుకొని(ధ్యానించి), మునివర్గళుమ్ : మననశీలులైన మహర్షులును, యోగిగళుమ్ : యోగాభ్యాస నిష్ఠులును, మెళ్ళ : మెల్లగా, ఎழுన్దు : లేచి, అరియెన్ఱ : హరియనెడి, పేరరవమ్ : గొప్పధ్వని, ఉళ్ళమ్ : మామనస్సునందు, పుగున్దు : ప్రవేశించి, కుళిర్న్దు : చల్లనై (మమ్ములేపినది. నీవునులెమ్ము).

తా॥ ఓ చిన్నదానా ! పక్షులు అరచుచు ఆహారమునకై ఎగిరిపోవుచున్నవి చూడుము. గరుత్మంతునకు ప్రభువగు సర్వేశ్వరుని కోవెలయందు తెల్లనైన శంఖముచే కైంకర్యపరులను పిలుచుచుండెడి గొప్పధ్వనిని వినలేదా ! పూతనయొక్క స్తనముల యందున్న విషమును ఆరగించి దానిని గూల్చియు, బండిరూపమై వచ్చిన రాక్షసుని కీళ్ళసంధులు సడలునట్లుగా తనపాదముతో దన్నియు ; సముద్రమునందు శేషశయ్యపై యోగనిద్రతో నమఱియున్న జగత్కారణభూతుడైన సర్వేశ్వరుని మహర్షులును, యోగులును, మనస్సు నందుంచుకొని మెల్లగా లేచి "హరి హరి" యని యనుసంధించుచున్న గొప్పధ్వని మామనస్సులందు ప్రవేశించి మమ్ములను నిదురలేపినది కావున నీవును నిద్రనుండి లెమ్మా ! యని గోపాలబాలికను అండాళ్ళమ్మగారు లేపుచున్నారు.

అవ. గోష్ఠిలో ప్రవేశించి అనుభవించు కృష్ణసంశ్లేష రసంబును దెలిసియు మైమఱచియుండు నొకగోపికను లేపుచున్నారు.

కీశుకీశెన్ఱు ఎఙ్గుం ఆనై చ్చాత్తమ్, కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో? పేయ్ప్పెణ్ణే !
కాశుమ్ పిరప్పుమ్ కలగలప్ప క్కైపేర్త్తు
వాశనఱుఙ్కుழల్ ఆయ్చ్చియర్, మత్తినాల్
ఓశైపడుత్త తయిరరవం కేట్టిలైయో?
నాయగ ప్పెణ్పిళ్ళాయ్ ! నారాయణన్మూర్తి
కేశవనై ప్పాడవుం నీ కేట్టే కిడత్తియో?
తేశముడై యాయ్ తిఱవేలో రెమ్బావాయ్ ! 7

పేయ్‌ప్పెణ్ణే : వెఱ్ఱిదానా ! ఎఙ్గుమ్ : సర్వదిక్కులయందును, ఆనైచ్చాత్తమ్ : భారద్వాజ పక్షులు, కలన్దు : తమయాదు పక్షులతో కలసి, కీశుకీశెన్ఱు : కీచుకీచుమని, పేశిన : మాట్లాడుచున్న, పేచ్చు : మాటలయొక్క అరవం : ధ్వనిని, కేట్టిలైయో : వినలేదా? వాశనఱుమ్ : మిక్కిలి పరిమళించుచున్న, కుళ్లల్ : కుంతలములు గలవారయిన, ఆయ్చ్చియర్ : గొల్లపడుచులు, కాశుం : (తమమెడలో ధరించియుండు) కాసులును, పిఱప్పుం : మొగ్గలుగానుండు పుస్తెలును, కలగలప్ప : గలగలమని శబ్దించునట్లు, కైపేర్త్తు : చేతులనుచాపి, మత్తినాల్ : కవ్వముచేత, ఓశైపడుత్త : శబ్దింపచేసిన, తయిర్ : చిలుకుచున్న పెరుగుయొక్క, అరవం : ధ్వనిని, కేట్టిలయో : వినలేదా ! నాయక ప్పెణ్పిళ్ళాయ్ : ఆడపిల్లలకు నిర్వాహకురాలవయినదానా ! నారాయణన్ : శ్రియః పతియే, మూర్త్తి : అవతారమును దాల్చిన, కేశవనై : కేశియను రాక్షసుని చంపిన శ్రీకృష్ణుని పాడవుం : మేము పాడుచున్నను, నీ : నీవు, కేట్టే : దానిని వినుచువే, కిడ[illegible] : నిద్రించుచున్నావా! తేశముడైయాయ్ : ఓ తేజస్సుగలదానా, తిఱ : (మాకు తలుపు) తీయుము.

తా॥ తెల్లవారిన సమయము నెఱుగక పడుకొని నిద్రబోవుచున్న యొక గోపకన్యయొక్క ఇంటికి ఆండాళ్ళమ్మగారు గోపికలతో వేంచేసి, "ఓ వెఱ్ఱిదానా ! తెల్లవారు వమయమయ్యును యింకా నిద్రబోవుటయేమి? భారద్వాజ పక్షులు తమ యాడుపక్షులతో చేరి సర్వదిక్కులయందు వ్యాపించి కీచుకీచని అఱచెడి ధ్వనిని వినలేదా! మిగుల పరిమళించుచున్న కుంతలములను గలిగిన గొల్లపడుచులు తమ మెడలోనుండి మంగళ సూత్రమందున్న కాసులు, పుస్తెలు, కంఠాభరణములు గలగల మనునట్లు, హస్తములతో కవ్వముచేత పెరుగును చిలుకుట వలన గలిగిన ధ్వనిని వినలేదా ! కేశవుడను పేరుగలిగిన శ్రీకృష్ణునియొక్క కల్యాణగుణములను మేము పాడుచుండగా నీవు వినుచూ నిద్రబోవుచున్నావా? ఓ తేజోముఖీ ! తలుపు తీయుము; అని ఆండాళ్ళమ్మగారు లేపుచున్నారు.

అవ. అందరునూ జేరి శ్రీకృష్ణుని యనుగ్రహమును విశేషముగా గలిగియుండు నొకగోపికను లేపుచున్నారు.

కీళ్‌వానమ్ వెళ్ళెన్ఱు ఎరుమై శిఱువీడు*
మేయ్‌వాన్ పరన్దనకాణ్ ! మిక్కుళ్ళ పిళ్ళైగళుమ్*
పోవాన్‌పోగిన్ఱారై ప్పోగామల్ కాత్తు* ఉన్నై
క్కూవువాన్ వన్దునిన్ఱోమ్* కోదుకలముడైయ
పావాయ్ ఎళున్దిరాయ్ పాడిప్పఱైకొణ్డు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ*
దేవాదిదేవనై శెన్ఱు నామ్ శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్‌న్దు అరుళేలో రెమ్బావాయ్ 8

కీళ్ : తూర్పుదిక్కునందు, వానం : ఆకాశము, వెళెన్ఱు : తెల్లబడినది, ఎరుమై : మహిషములు(గేదెలు), శిఱువీడు : మంచుతో గూడిన పచ్చికను, మేయ్‌వాన్ : మేయునిమిత్తమై, పరన్దనకాణ్ : అంతటను వ్యాపించినవి(చూడు), పోవాన్ : కృష్ణునియొద్దకు పోవుటయే పరమ ప్రయోజకమని యెంచి, పోగిన్ఱారై : వెళ్ళుచున్న, మిక్కుళ్ళ : తక్కిన, పిళ్ళైగళుమ్ : పడుచులను, పోగామల్ : పోకుండునట్లు, కాత్తు : నిలిపి, ఉన్నై : నిన్ను, కూవువాన్ : పిలుచునిమిత్తమై, వన్దు : వచ్చి, నిన్ఱోమ్ : నిలచియున్నాము, కోదుకలముడైయ : కుతూహలముగల, పావాయ్ : స్త్రీత్వపూర్తిగల చిన్నదానా ! ఎళున్దిరాయ్ : లెమ్ము, మా : తురగరూపుడయిన కేశియను రాక్షసునియొక్క, వాయ్ : నోటిని, పిళన్దానై : చీల్చినవాడును, మల్లరై : చాణూర ముష్టికులను, మాట్టియ : చంపిన, దేవాదిదేవనై : దేవాదిదేవుడైన సర్వేశ్వరుని, శెన్ఱు : (సన్నిధికి)చేరి, నామ్ : మనము, పఱై : (పురుషార్థము) వాయిద్యవిశేషమును, కొణ్డు : తీసుకొని, పాడి : శ్రీకృష్ణుని కల్యాణగుణముల ననుసంధించి, శేవిత్తాల్ : సేవించినట్లయిన, ఆరాయన్దు : మనస్థితిని పరిశీలించి, ఆ ఆ ఎన్ఱు : ఐయో ! ఐయో ! అని కరుణించి, అరుళ్ : కృపచేయును.

తా॥ స్త్రీత్వపూర్తిగలదానా ! తూర్పుదిక్కున ఆకాశము తెల్లబడినది. (లోపలనున్న స్త్రీలేచి చంద్రబింబమువంటి ముఖములుగల మీలోనొకతె

తూర్పుదిక్కును జూచినందున ముఖప్రకాశము ఆ దిక్కున ప్రతిఫలించుటచేత అరుణోదయమగు నట్లగుచున్నది; వేఱేమి గురుతున్నదనిన.) మహిషములు మంచులో తడిసిన పచ్చికను మేయుటకు అంతటనూ వ్యాపించినవి. (అందరు వచ్చిరాయనగా) శ్రీకృష్ణునియొద్దకు పోవుటయే పరమప్రయోజనమని యెంచి వెళ్ళుచున్న తక్కిన యువతులను నిలిపి నిన్ను పిలుచుకొని పోవుటకు నీ యింటి వాకిటియందు నిలచి యున్నాము ; లేచిరావమ్మా. (లేచియిపుడేమి చేయవలయునని యడుగగా) కేశియను రాక్షసుని సంహరించినవాడును, చాణూరముష్టికులను చంపినవాడును, నిత్యసూరులకు ప్రభువైనవాడును అగు శ్రీకృష్ణుని మనము సమీపించి వ్రతాంగమైన వాయిద్యమును తీసుకొని గానముచేసి సేవించిన, మనయందు శ్రీకృష్ణుడు కరుణించి సేవ సాయించును గనుక లేచిరమ్ము ; అని మరియొక స్త్రీని ఆండాళ్ళమ్మగారు లేపుచున్నారు.

అవ. శ్రీకృష్ణుడు తాదేవచ్చునుగాక ! మనకు స్వాతంత్ర్యమెందులకు అని యుండు నొక అంగనామణిని లేపుచున్నారు.

తూమణిమాడత్తు శుత్తుమ్ విళక్కెరియ
తూపం కమழ़్ త్తుయిలణై మేల్ కణ్వళరుమ్
మామాన్మగళే ! మణిక్కదవన్తాళ్ తిఱవాయ్
మామీర్ అవళై యెళుప్పీరో ఉన్మగళ్ తాన్
ఊమైయో ! అన్తిచ్చెవిడో ? అనన్దలో ?
ఏమప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో ?
మామాయన్ మాదవన్ వైకున్ద నెన్తెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్ 9

తూ : పరిశుద్ధమైన, మణి : మాణిక్యఖచితమైన, మాడత్తు : మేడలో, శుత్తుమ్ : చుట్టును, విళక్కు : దీపములు, ఎరియ : వెలుగుచుండగా, తూపమ్ : ధూపము, కమழ़్ : పరిమళింపగా, తుయిల్ : నిద్రింపయోగ్యమైన, అణై మేల్ : తల్పమందు, కణ్వళరుమ్ : నిద్రపోవుచున్న,

మామాన్ : మేనమామగారియొక్క, మగళే : కూతురా ! మణిక్కతవమ్ : మాణిక్య ఖచితమైన తలుపుయొక్క, తాళ్ : గడియను, తిఅవాయ్ : తెరువుము, మామీర్ : ఓ అత్తగారూ !(మీరు), అవళై : ఆమెను, ఎ(ఱుప్పీరో : లేపండి, ఉన్మగళ్తాన్ : నీ కూతురు, ఊమైయో : మూగదా? అన్ఱి : లేక, శెవిడో : చెవిటిదా?(లేక), అనన్దలో : మిగుల నలసి నిద్రబోవుచున్నదా? (లేక), ఏమమ్ : కావలియందుంచ బడినదా?(లేక), పెరున్దుయిల్ : గాఢనిద్ర బోవునట్లు, మన్దిరప్పట్టాళో : మంత్రింపబడినదా, మామాయన్ : ఆశ్చర్యగుణ చేష్టితములు గలవాడు, మాదవన్ : శ్రియఃపతి, వైకున్దన్ : వైకుంఠనికేతనుడు, ఎన్ఱుఎన్ఱు : అనిఅని, నామమ్ : తిరునామములను, పలవుమ్ : అనేకములను, నవిన్ఱు : చెప్పితిమి.

తా॥ చెక్కిన పరిశుద్ధమైన మణులచే స్వచ్ఛమై ధగద్ధగాయమానమై మెఱయుచున్న గృహమునందు దీపములు ప్రకాశించుచుండగా ధూపము పరిమళించుచుండగా హంసతూలికా తల్పమందు నిద్రబోవుచున్న ఓ మామకూతురా! మణిమయమై యొప్పుచున్న తలుపుయొక్క గడియను తీయుమని యొక గోపబాలికను ఆండాళ్ళమ్మగారు లేపగా, ఆమె ప్రత్యుత్తరమేమియు నివ్వకుండినందున, ఆ బాలికయొక్క తల్లిని ఓ అత్తగారూ ! యని సంబోధించి "మీ కుమార్తె మాట్లాడకుండుటకు కారణమేమి? మూగదా? లేకచెవిటిదా? లేక మిగుల యలసి నిద్రబోవుచున్నదా? లేక కావలియందుంచ బడినదా? గాఢ నిద్రబోవునట్లు మంత్రింపబడినదా?" యని ప్రశ్నించగా నందులకు ఆమె మీరు భగవన్నామములను కీర్తించిన యా చిన్నది లేచును అని యనగా "ఆశ్చర్యగుణ చేష్టితములు గలవాడు, శ్రియఃపతి, శ్రీవైకుంఠనికేతనుడు" అని సర్వేశ్వరునియొక్క అనేకములయిన తిరునామములను ఆండాళ్ళమ్మ పలుమారు స్తుతించి అత్తగారిని చూచి యిపుడయినను మీ కుమార్తెను లేపుడు. అని యానతిచ్చుచున్నారు.

అవ. గోపికా స్త్రీలకు నిర్వాహకురాలును, కృష్ణసంశ్లేషమువందు మిగుల సమర్థురాలును, శ్రీకృష్ణునియొక్క ప్రేమ నధికముగా గలదియు, శ్రీకృష్ణుని పొరుగింటిదై మధ్యదారి యుండుటచేత నదా కృష్ణానుభవమును గలిగియున్న నొక

వనితామణిని లేపుచున్నారు.

నోత్తుచ్చువర్కమ్ పుగుగిన్ఱ వమ్మనాయ్❊
మాత్తమున్తారారో వాశల్ తిఱవాదార్❊
నాత్తత్తుళాయ్ముడి నారాయణన్❊ నమ్మాల్
పోత్తప్పఱై తరుమ్, పుణ్ణియనాల్❊ పణ్డొరునాళ్
కూత్తత్తిన్ వాయ్వీళ్న్ద కుమ్బకరణనుమ్
తోత్తుమ్ ఉనక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో?❊
ఆత్తవనన్దలుడై యాయ్ ! అరుఙ్గలమే !
తేత్తమాయ్ వన్దు తిఱవేలో రెమ్బావాయ్ 10

నోత్తు : నోమునోచి, శువర్కమ్ : సుఖమును, పుగుగిన్ఱ : పోందదలచిన, అమ్మనాయ్ : ఓ అమ్మా, వాశల్ : తలుపును, తిఱవాదార్ : తీయనివారు, మాత్తముమ్ : ఒక ప్రత్యుత్తర మైనను, తారారో : ఇవ్వరా? నాత్తత్తుళాయ్ : పరిమళించుచున్న తులసిమాలికచే నలంకరింపబడిన, ముడి : కిరీటముగల, నారాయణన్ : సర్వేశ్వరుడు, నమ్మాల్ : మనచేత, పోత్త : స్తోత్రముచేయబడినవాడై, పఱై : పురుషార్థమును, తరుమ్ : యిచ్చునట్టి, పుణ్ణియనాల్ : ధర్మాత్ముడైన శ్రీరామునిచేత, పణ్డొరునాళ్ : మునుపు శ్రీరామావతార కాలమందు, కూత్తత్తిన్ : మృత్యువుయొక్క ; వాయ్ : నోటిలో, వీళ్న్ద : పడిన, కుమ్బకరణనుమ్ : కుంభకర్ణుడున్నూ, తోత్తుమ్ : నీకు ఓడిపోయి, పెరున్దుయిల్ : తనయొక్క దీర్ఘనిద్రను, తాన్ : అతడు, ఉనక్కే : నీకే, తన్దానో : ఇచ్చినాడో, ఆత్తవనన్దల్ : మహానిద్ర, ఉడైయాయ్ : కలదానా ! అరుమ్ : అపూర్వమగు, కలమే : (మాగోష్ఠికి) ఆభరణ మైనదానా ! తేత్తమాయ్ : తెలివితెచ్చుకొని, వన్దు : వచ్చి, తిఱ : తలుపుతెరువుము.

తా॥ నోమునోచి సుఖమును పొందదలచిన ఓ అమ్మా ! తలుపు తెరువక పోగా ఒక ప్రత్యుత్తరమైనను ఇవ్వరా? పరిమళించుచున్న తిరుత్తుళాయి మాలికలను ధరించి మనచే మంగళాశాసనము చేయబడగా మనకు పురుషార్థమును ప్రసాదించునట్టి పురుషోత్తమునిచేత పూర్వము శ్రీరామావతార కాలమందు

మృత్యువుయొక్క నోటిలోబడిన కుమ్భకర్ణుడు నీకే తన దీర్ఘనిద్ర నిచ్చిపోయెనా? ఓ గాఢనిద్రకలదానా ! మాకు శిరోభూషణమైన నీవు తెలివి తెచ్చుకొని తలుపు తెరువుమా యని యొక గోపబాలికను ఆండాళ్ళమ్మగారు పిలుచుచున్నారు.

అవ. శ్రీకృష్ణునితో సమానురాలుగ నుండు నొక యంగనామణిని లేపుచున్నారు.

కత్తుక్కఱవై కణఙ్గళ్ పలకఱన్దు*
శెత్తార్ తిరలఴియ చ్చెన్ఱు శెరుచ్చెయుమ్*
కుత్తమొన్ఱిల్లాద కోవలర్ తమ్ పొఱ్కొడియే,
పుత్తరవల్గుల్ పునమయిలే పోదరాయ్*
శుత్తత్తు తోழிమారెల్లారుం వన్దు* నిన్
ముత్తమ్ పుగున్దు ముగిల్ వణ్ణన్ పేర్పాడ
శిత్తాదే పేశాదే శెల్వప్పెణ్డాట్టి* నీ
ఎత్తుక్కుఱఙ్గుమ్ పొరుళేలో రెమ్బావాయ్ 11

కత్తు : లేతవయస్సుగల, కఱవై : పశువులయొక్క, పల : అనేకములైన, కణఙ్గళ్ : సమూహములను, కఱన్దు : పాలుపిండువారును, శెత్తార్ : శత్రువుల యొక్క, తిఱల్ : బలము, అழியు : నశించునట్లు, శెన్ఱు : (తాము దండెత్తి)పోయి, శెరు : యుద్ధమును, శెయ్యుమ్ : చేయువారును, కుత్తమ్ : దోషము, ఒన్ఱు : ఒకటియు, ఇల్లాత : లేని, కోవలర్తమ్ : గోపాలకులయొక్క, పొఱ్కొడియే : స్వర్ణలత వంటిదానా ! పుత్తరవు(పుత్తఅరవు) : పుట్టలోనున్న సర్పము పడగవంటి, అల్గుల్ : నితంబప్రదేశము గలదానా ! పునమ్ : అడవిలోనున్న, నుయిలే : నెమలివంటిదానా ! పోదరాయ్ : లేచిరమ్మా, శుత్తత్తు : బంధుజనులైన, తోళ్మార్ : కన్నియలు, ఎల్లారుమ్ : అందరును, వన్దు : వచ్చి, నిన్ : నీయొక్క, ముత్తమ్ : వాకిటిలో, పుకున్దు : ప్రవేశించి, ముగిల్ : మేఘమువంటి, వణ్ణన్ : నీలవర్ణముగల సర్వేశ్వరునియొక్క పేర్ : తిరునామములను, పాడ : గానముచేయుచుగా, నీ : నీవు, శిత్తాదే : కదలకయున్ను, పేశాదే : మాట్లాడకయున్ను, శెల్వమ్ : కృష్ణానుభవమనెడి సంపత్తుగల,

పెణ్డాట్టి : ఓ చిన్నదానా ! ఎత్తుక్కుపొరుళ్ : ఏ ప్రయోజనము నుద్దేశించి, ఉఱజ్గుమ్ : నిద్రబోవుచున్నావు.

తా॥ లేతవయస్సుగల పశుసమూహములు గలవారును, శత్రుసైన్యంబుల నెదిరించి అడ్డగింప జేయునట్టి శౌర్యముకలవారును, దోషమొకటియు లేనివారైన గోపాలకులయొక్క బంగారు తీగెవంటిదానా ! పుట్టలోనున్న సర్పముయొక్క పగడవంటి నితంబ ప్రదేశముగలదానా ! అడవిలోనున్న నెమలివంటిదానా ! బంధుజనులైన చెలియలందరును వచ్చి నీయొక్క వాకిలియందు బ్రవేశించి నీలమేఘశ్యాముడైన సర్వేశ్వరుని యనంత కల్యాణగుణములను పాడుచుండగా నీవు కదలకను, మాట్లాడకను నున్నావు, ఓ చిన్నదానా ! దేనిని ఉద్దేశించి యిట్లు నిద్రబోవుచున్నావు ? లేచిరావమ్మా ! యని యొక గోపబాలికను ఆండాళ్ళమ్మగారు పిలుచుచున్నారు.

అవ. శ్రీరాముని ఎడబాయని శ్రీలక్ష్మణునివలె శ్రీకృష్ణుని యెడబాయక యుండు నొక గోపకుని సహోదరిమణియగు నొకనారీమణిని లేపుచున్నారు.

కనైత్తిళఙ్క త్తెరుమై కన్ఱుక్కిఱజ్గి
నినైత్తు ములైవళ్ళియే నిన్ఱు పాల్శోర
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నఱ్చెల్వన్ తజ్గాయ్
పనిత్తలై వీళ్ళనిన్ వాశఱ్కడై పత్తి
శినత్తినాల్ తెన్నిలంగై కోమానై చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవాయ్ తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ్ యీదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారుం అరిన్దేలో రెమ్బావాయ్ 12

ఇళజ్కన్ఱు : లేతదూడలుగల, ఎరుమై : మహిషములు(బఱ్ఱెలు), కనైత్తు : (పాలుపితుకువారు లేనందున) అఱచి, కన్ఱుక్కు : తమదూడలను, ఇరఙ్గి : కరుణించి, నినైత్తు : (ఆదూడలు పాలుత్రాగువట్లు) తలంచినందున, ములైవళ్ళియే : తమ స్తనములలోనుండి, నిన్ఱు : ఏకాకారముగా, పాల్ : పాలు, శోర : స్రవించుచుండగా, ఇల్లమ్ : ముంగిలిని, నినైత్తు : తడిపి,

శేరం : బురదగా, ఆక్కుమ్ : జేయుచున్న, నల్ : మంచి, శెల్వన్ : సంపదగలవానియొక్క తజ్గాయ్ : తోడబుట్టినదానా, పని : మంచు, తలై : (మా)తలలమీద, వీళ్ల : పడుచుండగా, నిన్ : నీయొక్క వాశల్ : వాకిలి యొక్క, కడై : గుమ్మమును, పత్తి : పట్టుకొని, శినత్తినాల్ : కోపముచేత, తెన్ : దక్షిణదిక్కునందుండెడు, ఇలంగై : లంకకు, కోమానై : ప్రభువగు రావణుని, శెత్త : చంపినవాడును, మనత్తుక్కు : మనస్సునకు, ఇనియానై : భోగ్యభూతుడునైన శ్రీరాముని, పాడవుమ్ : గానము చేసినప్పటికి, నీ : నీవు, వాయ్ : నోరును, తిఱవాయ్ : తెరచి మాట్లాడవు, ఇనిత్తాన్ : ఇకనైన, ఎళున్దిరాయ్ : లేచిరావమ్మా, ఈదు : ఇది, ఎన్న : ఏమి, పేరుఱక్కమ్ : పెద్దనిద్ర, అనైత్తిల్లత్తారుమ్ : ఊరిలో నున్న వారందరును, అఱిన్దు : (మేమువచ్చియున్న దానిని) తెలిసికొనినారు.

తా॥ "పాలుపిండువారు లేనందున మహిషములు తమ లేతదూడల విషయమందు దయచే ఆదూడలు పాలుత్రాగుచున్నట్లు తలంచి స్థిరముగా నిలచినందున తమస్తనములనుండి పాలు ప్రవించుచుండగా గృహమంతయుదడిసి బురదగా జేయుచున్న మంచి సంపద కలవానియొక్క తోడబుట్టినదానా ! పైన మంచు మాతలలమీద పడుచుండగా క్రింద పాలధారలు ప్రవహించుచుండగా నిలువలేక నీయింటి వాకిలి గుమ్మమును బట్టుకొని దక్షిణదిక్కునందుండెడు లంకకు ప్రభువగు రావణుని సంహరించిన వాడును, మనస్సునకు భోగ్యభూతుడునైన శ్రీరామచంద్రుని మేమందరమున్నూగూడి పాడుచుండగా, ఇంకను లేచి నోరుతెరచి మాట్లాడవు ఇదియేమి పెద్దనిద్ర ? ఊరిలోనున్న వారందఱును మేమునీయింటి వాకిలియొద్ద నిలుచుట నెఱింగినారు. కావున ఇకనైనను లేచిరావమ్మా ;" యని ఆండాళ్ళమ్మగారు గోపబాలికలతోగూడి మరియొక గోపబాలికను పిలుచుచున్నారు.

అవ. తన నేత్రసౌందర్యమునుబట్టి శ్రీకృష్ణుడు తానే వచ్చునని తలంపుగల నొక సుందరీమణిని లేపుచున్నారు.

పుళ్ళిన్‌వాయ్ కీణ్డానై ప్పొల్లావరక్కనై॰
క్కిళ్ళిక్కళైన్దానై కీర్తిమై పాడిప్పోయ్॰

పిళ్ళైగళెల్లారుమ్ పావైక్కళం పుక్కార్
వెళ్ళియెళున్దు వియాழ్ఱ ముఱజ్గిత్తు
పుళ్ళుమ్శిలమ్బినకాణ్ ! పోదరిక్కణ్ణినాయ్ !
క్కుళ్ళక్కుళిర క్కుడైన్దు నీరాడాదే
పళ్ళిక్కిడత్తియో పావాయ్ ! నీనన్నాళాల్
కళ్ళన్తవిర్న్దు కలన్దేలో రెమ్బావాయ్ 13

పుళ్ళిన్ : పక్షిరూపముగావచ్చిన బకాసురునియొక్క, వాయ్ : నోటిని, కీణ్డానై : చీల్చినవాడును, పొల్లా : దుష్టుడైన, అరక్కనై : రాక్షసుడగు రావణుని, కిళ్ళి : గిల్లి, కళైన్దానై : అనాయాసముగా పారవైచిన శ్రీరామునియొక్క, కీర్తిమై : వీరచరితమును, ప్పాడిప్పోయ్ : పాడుచునుబోయి, పిళ్ళైగళ్ : నోమునోచు బాలికలు, ఎల్లారుమ్ : అందరును, పావైక్కళమ్ : సంకేత స్థలమందు, పుక్కార్ : ప్రవేశించిరి, వెళ్ళి : శుక్రుడు, ఎళున్దు : ఉదయించెను, వియాழ్ఱమ్ : బృహస్పతి, ఉఱజ్గిత్తు : అస్తమించెను, పుళ్ళుమ్ : పక్షులును, శిలమ్బినకాణ్ : (ఆహారమును వెదకుటకు బోయిన స్థలములందు) కూతలు కూయుచున్నవి చూడు ! పోదరిక్కణ్ణినాయ్ : తామరపుష్పముల సౌందర్యమును కొల్లగొనిన నేత్రములు కలదానా ! పావాయ్ : చిన్నదానా ! నీ : నీవు, నన్నాళాల్ : (శ్రీకృష్ణుడును మనము గలసియుండుటకు చేగూడిన కాలమైన) యీ శుభదినమందు, కళ్ళమ్ : (కృష్ణుని గుణచేష్టితములను నీవు ఒంటరిగానే స్మరించు) కపటమును, తవిరున్దు : విడిచి, కలన్దు : మాతోడ గలసికొని, కుళ్ళక్కుళిర : మిక్కిలి చల్లనగునట్లుగా, కుడైన్దు : అవగాహించి, నీరాడాదే : తీర్థమాడక, పళ్ళి : పడకయందు, క్కిడత్తియో : నిద్రబోవు చున్నావా ! ఏల్ఓర్ : ఏమియాశ్చర్యము !

తా॥ ఓ నళినాయతాక్షి ! బకాసురునియొక్క నోరుచీల్చిన, నీచుడైన రావణుని గూల్చిన శ్రీకృష్ణునియొక్క, చక్రవర్తి తిరుమగను యొక్కయు వీరచరితమును బాలికలందరును పాడుచుపోయి సంకేతస్థలమందు ప్రవేశించిరి. శుక్రుడు ఉదయించెను. బృహస్పతి యస్తమించెను. పక్షులు ధ్వనులను చేయుచున్నవి. ఓ చిన్నదానా ! శ్రీకృష్ణుడు మనమును గలసిమెలసి ఉండుటకు చేకూడిన కాలమైన

యీ శుభదినమందు నీవుమాత్రము ఒంటరిగా శ్రీకృష్ణగుణచేష్టితములను స్మరించు కపటమును మాని మాతోగూడుకొని కృష్ణునియొక్క అనుభవ విశ్లేషము వలన గలిగిన తాపమారుటకొరకు మిక్కిలి శీతలమగునట్లు అవగాహించి తీర్థమాడక పడకయందే పడుకున్నావదేమి ? యని యాండాళ్ళమ్మగారు మరియొక గోపబాలికను పిలుచుచున్నారు.

అవ. తాను ముందుగా లేచి అందరిని లేపునట్లు చెప్పి మరచిపోయి నిద్రబోవుచున్న యొక మధురభాషిణిని లేపుచున్నారు.

ఉజ్గళ్ పుళైక్కడై త్తోట్టత్తువావియుళ్ !
శెజ్గళునీర్ వాయ్‌నెగిళ్‌న్దు అమ్బల్‌వాయ్‌కూమ్బినకాణ్ !
శెజ్గల్ పొడిక్కూఱై వెణ్‌పల్ తవత్తవర్
తజ్గళ్ తిరుక్కోయిల్ శజ్గిడువాన్ పోతన్దార్
ఎజ్గళై మున్నం ఎళుప్పువాన్ వాయ్‌పేశుమ్
నజ్గాయ్ ఎళున్దిరాయ్ నాణాదాయ్ నావుడైయాయ్
శజ్గొడుశక్కరం ఏన్దుతడక్కైయన్
పజ్గయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్ 14

ఉజ్గళ్ : మీయొక్క, పుళైక్కడై త్తోట్టత్తు : (ఇంటి) పెరటితోటయందుగల, వావియుళ్ : దిగుడుబావిలోనున్న, శజ్గళునీర్ : ఎఱ్ఱకలువలు, వాయ్‌నెగిళ్‌న్దు : వికసించి, ఆమ్బల్ : నల్లకలువలు, వాయ్‌కూమ్బిన కాణ్ : ముకుళించుకొన్నవిచూడు! శెజ్గఱ్పొడి : జేగుదురంగులో తడిపిన, కూఱై : వస్త్రములుగలవారును, వెణ్ : తెల్లని, పల్ : దంతములుగల, తవత్తవర్ : తపోధనులైన సన్యాసులు, తజ్గళ్ : తమయొక్క, తిరుక్కోయిల్ : ఆలయమును, శజ్గిడువాన్ : కుచ్చికోలని యెడు బీగముచే తలుపు తెరచుటకు, పోతన్దార్ : పోవుచున్నారు, మున్నమ్ : ముందుగావచ్చి, ఎజ్గళై : మమ్ము, ఎళుప్పువాన్ : లేపునట్లు, వాయ్‌పేశుమ్ : చెప్పి(లేపకపోయిన), నజ్గాయ్ : పూర్ణురాలా ! ఎళున్దిరాయ్ : లేచిరమ్ము, నాణాదాయ్ : నాల్కగలదానా(ఓ మధుర భాషిణీ), శజ్గొడు : శంఖముతోడ, శక్కరమ్ : చక్రమును,

ఎళున్దమ్ : ధరించిన, తడక్కైయన్ : విశాలములైన శ్రీహస్తములు గలవాడును, పజ్గయమ్ : పద్మములవంటి, కణ్ణానై : నేత్రములుగలవాడును అయిన సర్వేశ్వరుని, పాడ : గానము చేయుటకు (రమ్ము).

తా॥ "మమ్ములను ముందుగావచ్చి లేపునట్లు వాగ్దత్తముచేసి అట్లుచేయని యో లజ్జలేనిదానా ! మీయొక్క పెరటితోట దిగుడుబావియందు ఎఱ్ఱకలువలు వికసించినవి, నీలోత్పలములు ముకుళించినవి, కాషాయవస్త్రములు, తెల్లనిదన్తములును గల తపోధనులు తమతమ యాలయములను కుచ్చికోల్ అనియెడు బీగముతో తలుపుతెఱచుటకు పోవుచున్నారు, ఓ మధురభాషిణీ ! శంఖమును చక్రమును ధరించుకొని విశాలములైన హస్తములుగలవాడును, పుండరీకాక్షుడైన శ్రీకృష్ణుని కీర్తించుటకు లేచిరావమ్మా" యని యొక గోపబాలికను గోదాదేవిగారు పిలుచుచున్నారు.

అవ. గోపికల గోష్ఠినంతయు సేవింపవలెనని పరుండియుండు నొకతెను లేపుచున్నారు.

ఎల్లే ! ఇళంకిళియే ! ఇన్నమ్ ఉఱజ్గుదియో !
శిల్లెన్నళై యేన్మిన్ నంగైమీర్ పోదరుగిన్ఱేన్
వల్లైఉన్ కట్టురైకళ్ ! పణ్డేఉన్ వాయఱిదుమ్ !
వల్లీర్గళ్ నీజ్గళే నానేదా నాయిడుగ
ఒల్లై నీ పోదాయ్ ఉనక్కెన్న వేఱుడైయై
ఎల్లారుమ్ పోన్దారో ? పోన్దార్ పోన్దెణ్ణిక్కోళ్
వల్లానై కొన్ఱానై మాత్తారై మాత్తழிక్క
వల్లానై, మాయనైప్పాడేలో రెమ్బావాయ్ **15**

ఇళంకిళియే : లేతచిలుకవంటి మృదుమధుర భాషణము గలదానా ! ఎల్లే : ఏమి ఆశ్చర్యము ! ఇన్నమ్ : ఇంకను, ఉఱజ్గుదియో : నిద్రబోవుచున్నావా, (అని వచ్చినవారు చెప్పగా), నంగైమీర్ : పూర్ణులారా, పోదరుగిన్ఱేన్ : ఇదిగో వచ్చుచున్నాను, శిల్లెన్ఱు : చివుక్కుమని, అళైయేన్మిన్ : (గట్టిగా ఎలుగెత్తి) పిలువకుడు, వల్లై : (నీవు మాట్లాడుటలో) మాధుర్యముగల, ఉన్ కట్టురైగళ్ : నీయొక్క పుల్లవిరుపు

మాటలను, ఉన్వాయ్ : నీ నోటి సామర్థ్యమును, పణ్డే : మనుపే, అఱిదుమ్ : మేము ఎరుగుదుము(అని వచ్చినవారు చెప్పగా), నీజ్గళే : (ఇట్లు చెప్పిన) మీరే, వల్లీర్గళ్ : సమర్థులు(లేక), నానేదాయ్ : (మీరుచెప్పినట్లు) నేనుగనే, ఆయిడుగ : (నేర్పరిగ) ఉండనిమ్ము, (మీకు నేను చేయవలసినదేమి అని ఆమె అడుగగా) నీ : నీవు, ఒల్లై : శీఘ్రముగా, పోదాయ్ : లేచిరా ! ఉనక్కు : నీకుమాత్రము, వేఱు : వేరే, ఎన్న : ఏమి ప్రయోజనమును, ఉడైయై : వుద్దేశించియున్నావు ? (అని వచ్చినవారు అడిగిరి), ఎల్లారుమ్ : రావలసిన వారందరును, పోన్దారో : వచ్చినారా? (అని ఆమే అడుగగా), పోన్దార్ : (అందరును) వచ్చినారు, పోన్దు ఎణ్ణిక్కొళ్ : లేచివచ్చి లెక్కపెట్టుకొనుము ! (అని వచ్చినవారు చెప్పగా లోపలనుండు స్త్రీ “నన్ను యెందుకు రమ్మనుచున్నారు” అని యడుగగా), వల్ఆనై : బలిష్ఠమైన కువలయాపీడమను యేనుగును, కొన్తానై : చంపినవాడును, మాత్తారై : శత్రువుయొక్క, మాత్తు : శాత్రవమును, అళ్లిక్క : నశింపజేయుటకు, వల్లానై : సమర్థుడైనవాడును, మాయనై : ఆశ్చర్యగుణ చేష్టితములుగల శ్రీకృష్ణుని, పాడ : కీర్తించుటకు, ఒల్లై నీపోదాయ్ : నీవు శీఘ్రముగా లేచిరా !

తా॥ ఆండాళ్ళు మొదలగు వారు : ఓ లేతచిలుకా ! ఇంకను నిద్రపోవుచున్నావా ! ఏమి ఆశ్చర్యము !ప్రభాత సమయములో పడకలోనే పరమాత్ముని ఏకాంతముగా ధ్యానించుచున్నావా ! యని యడుగగా,

ఇంటి లోపలనున్న స్త్రీ : పూర్ణులైన పూబోడులారా ! ఇదిగో వచ్చుచున్నాను.

ఆండాళ్ళమ్మ : శీఘ్రముగా లేచిరా.

లోపలనున్న స్త్రీ : చివుక్కుమని ఉలికిపడునట్లు గట్టిగ యెలుగెత్తి కర్ణకఠోరముగా అఱచి పిలువకుడు.

ఆండాళ్ళమ్మ : ఓ చిలుకా ! నీవు మాట్లాడుటయందు మిగుల చమత్కారము గలదానవు. నీయొక్క నేర్పరితనము, నీ కఠినోక్తులు, నీమాటల సామర్థ్యమును మేము మునుపే యెఱుంగుదుము.

లోపలనున్న స్త్రీ : మీరే సమర్థులు, నేనుకాదు, అయినను మీరుచెప్పినట్లు నేనుగనే యుండనిండు, రావలసిన వారందరును వచ్చిరా ?

ఆండాళ్ళమ్మ : అందరు వచ్చియున్నారు. నీవే వచ్చి లెక్కపెట్టి చూడుము.

లోపలనున్న స్త్రీ : వచ్చి నన్నేమి నేయమనెదరు ?

ఆండాళ్ళమ్మ : కువలయాపీడమను ఏనుగును, కంసాది శత్రువులను సంహరించిన సర్వేశ్వరుడయిన శ్రీకృష్ణుని కీర్తించుటకు రావమ్మా !

అవ. క్రింది పదిపాశురములచే ముందులేచినవారు నిద్రించుచుండువారిని లేపగా అందరును గూడి నందగోపాల భవనమునకు పోయి కోవెల సంరక్షకునిన్ని ద్వారపాలకులను లేపుచున్నారు.

❈ నాయకనాయ్‌నిన్ఱ నన్దగోపనుడైయ
కోయిల్ కాప్పానే ! కొడిత్తోన్ఱుమ్ తోరణ
వాశల్ కాప్పానే, మణిక్కదవం తాళ్ తిఱవాయ్,
ఆయర్ శిఱుమియరో ముక్కు అఱైపఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నలే వాయ్‌నేర్‌న్దాన్,
తూయోమాయ్ వన్దోమ్ తుయిలెழప్పాడువాన్
వాయాల్ మున్నమున్నమ్ మాత్తాదే అమ్మా, నీ
నేశనిలైక్కదవమ్ నీక్కేలో రెమ్బావాయ్ 16

నాయకనాయ్‌నిన్ఱ : మాకు స్వామియైయున్న, నన్దగోపనుడైయ : నన్దగోపునియొక్క, కోయిల్ : తిరుమాళిగను, కాప్పానే : రక్షించుచున్నవాడా ! కొడి : ధ్వజములచే, తోన్ఱుమ్ : ప్రకాశించుచున్న, తోరణ : మకరతోరణములుగల, వాశల్ : ద్వారమును, కాప్పానే : రక్షించు ద్వారపాలకుడా, మణిక్కదవమ్ : సుందరమైన తలుపుయొక్క, తాళ్ : గెడను, తిఱవాయ్ : తీయుమా ! ఆయర్ : గొల్లలయొక్క, శిఱుమియరో ముక్కు : చిన్నపాపలమైన మాకు, మాయన్ : ఆశ్చర్యగుణ చేష్టితములుగల, మణివణ్ణన్ : నీలమాణిక్యవర్ణుడైన శ్రీకృష్ణుడు, నెన్నలే : నిన్ననే, అఱై : శబ్దింపదగిన, పఱై : వాద్యవిశేషమును, వాయ్‌నేర్‌న్దాన్ : ఇచ్చునట్లు చెప్పినాడు, తుయిలెழ : నిద్రలోనుండి లేపుటకు, పాడువాన్ : సుప్రభాతమును గానముచేయుటకు గాను, తూయోమాయ్ : పరిశుద్ధులమై, వన్దోమ్ : వచ్చినాము,

అమ్మా : ఓ స్వామీ, మున్న మున్నమ్ : మొట్టమొదట, వాయాల్ : (మీ) నోటిచేత, మాత్తాదే : అడ్డక, నేశమ్ : స్నేహముగల (గట్టిగ చేరియున్న), నిలైక్కదవమ్ : పొందికగానున్న తలుపును, నీ : నీవు, నీక్కు : తీయుము.

తా॥ "మాకు ప్రభువైయున్న నందగోపుని తిరుమాళిగను రక్షించువాడా ! తలుపు తీయుమా ! యనియును, ధ్వజములచేతను, మకరతోరణములచేతను బ్రకాశించుచుండెడి గోపురద్వారమును కావలి కాచుచున్న ద్వారపాలకుడా, మణిమయమై యొప్పుచున్న తలుపుయొక్క గడియ తెరువుమా" యనియును చెప్పగా, వారు "తలుపు తీయవలసిన బెందులకు" అని వినయముతో అడుగగా, "గోప బాలికలమైన మాకు శబ్దించదగిన వాద్యవిశేషము నొసంగునట్లు ఆశ్చర్యగుణ చేష్టితములుగల నీలమాణిక్యవర్ణుడైన శ్రీకృష్ణుడు నిన్నటిదినమే చెప్పినాడు. మేము అనన్య ప్రయోజనముచే పరిశుద్ధులమై వచ్చియున్నాము. నిద్రలోనున్న శ్రీకృష్ణుడు లేచునట్లు మేలుకొలుపులు పాడుటకు వచ్చినవారము. గావున నోటితో ముందు ముందుగా ఆటంకమును చెప్పక చేరిపొందికతోనున్న తలుపును మీరు తీయుడు అని అండాళ్ళు గోపబాలికలంగూడి శ్రీకృష్ణుని సన్నిధికివెళ్ళి ద్వారపాలకులను ప్రార్థించుచున్నారు.

అవ. తలుపులను తెఱచి, వీరిని లోపలకు విడువగా శ్రీనన్దగోపాలుడు మొదలగువారిని లేపుచున్నారు.

అమ్బరమే తణ్ణీరే శోతే యఱమ్ శెయ్యుమ్
ఎమ్బెరుమాన్ ! నన్దగోపాలా ! ఎழுన్దిరాయ్ !*
కొమ్బనార్ క్కెల్లామ్ కొழுన్దే ! కులవిళక్కే !*
ఎమ్బెరుమాట్టి యశోదాయ్ ! అఱివుఱాయ్*
అమ్బర మూడఱుత్తోజ్గి యులగళన్ద*
ఉమ్బర్కోమానే ! ఉఱజ్గాదు ఎழுన్దిరాయ్*
శెమ్బొత్కழలడిచ్చెల్వా ! బలదేవా !*
ఉమ్బియుమ్ నీయుం ఉఱజ్గేలో రెమ్బావాయ్ 17

అమ్బరమే : వస్త్రమును, తణ్ణీరే : చల్లనితీర్థమును, శోతే : అన్నమును, అఱమ్ : ధర్మబుద్ధితో, శెయ్యుమ్ : (దానము) చేయుచుండెడి, ఎమ్ : మాకు,

పెరుమాన్ : స్వామియైన, నన్దగోపాలా : ఓ నన్దగోపాలా ! ఎళున్దిరాయ్ : లెమ్ము, కొమ్బనార్కెల్లామ్ : స్త్రీలకందరికిని, కొళున్దే : చిగురువలె, కుల : గోపకులమునకు, విళక్కే : మంగళదీపమై ప్రకాశించుదానా ! ఎమ్ : మాకు, పెరుమాట్టి : స్వామినియునైన, యశోదాయ్ : యశోదాదేవీ ! అరివుఱాయ్ : మేల్కొనుము, అమ్బరమ్ : ఆకాశముయొక్క, ఊడు : మధ్యప్రదేశమును, అఱుత్తు : భేదించుకొని, ఓఙ్గి : ఉన్నతముగా బెరిగి, ఉలగు : లోకములను, అళన్ద : (పాదములతో) కొలచిన, ఉమ్బర్ : నిత్యసూరులకు, కొమానే : ప్రభువైన శ్రీకృష్ణా ! ఉఱఙ్గాదు : నిద్రించక, ఎళున్దిరాయ్ : మేలుకొనుము, శెమ్ : స్పృహణీయమైన, పొఱ్కళ్లల్ అడి : బంగారపు కీర్తికడియములు ప్రకాశించుచున్న పాదపద్మములుగల, శెల్వా : సంపదతో గూడియున్న, బలదేవా : ఓ బలరామా ! ఉమ్బియుమ్ : నీ తమ్ముడైన శ్రీకృష్ణుడును, నీయుమ్ : నీవును, ఉఱఙ్గేల్ : నిద్రపోకుండు, మేల్కొనుడు.

తా॥ "వస్త్రములను, చల్లనితీర్థమును, అన్నమును మిక్కిలి యౌదార్యముతో ధర్మము చేయుచుండెడివాడవై మాకు స్వామియైన ఓ నన్దగోపాలా ! నిద్రనుండి లెమ్మా" యనియు స్త్రీలకందఱికిని శిరస్థానమును, మాయొక్క కులమునకు మంగళదీపమును, యజమానురాలునునైన ఓ యశోదాదేవి ! మేలుకొనుము. ఉన్నతముగా బెరిగి లోకమంతయు శ్రీపాదముతో గొలిచి నిత్యసూరులకు ప్రభువైనవాడా ! ఓ కృష్ణా ! మేలుకొనుము. బిరుదుపెండెరము ధరించియుండు పాదములుగల ఓ బలరామస్వామి ! నీ కనుజుడైన వాడగు శ్రీకృష్ణుడును నీవును ఇక నిద్రింపకుడు. ఇపుడే మేల్కొనుడు" అని ఆండాళ్ళమ్మ మొదలగువారు మేలుకొలుపులు పాడుచున్నారు.

అవ. నన్దగోపుడు, యశోద, బలరాములను లేపిననూ శ్రీకృష్ణుడు లేవకుండుటచే తమకు పురుషకారభూతురాలగు నప్పిన్న పిరాట్టిని లేపుచున్నారు.

❋ ఉన్దు మదగళిత్త నోడాదతోళ్ వలియన్❋

నన్దగోపాలన్ మరుమగళే ; నప్పిన్నాయ్❋

కన్దం కమళుంకుళ్లీ ! కడైతిఅవాయ్*
వన్దు ఎఙ్గుం కోళ్లియళైత్తనకాణ్* మాదవి
ప్పన్దల్ మేల్ పల్ కాల్ కుయిలినఙ్గళ్ కూవినకాణ్*
పన్దార్ విరలి ఉన్ మైత్తునన్ పేర్పాడ*
శెన్దామరై క్కైయాల్ శీరార్ వళైయొలిప్ప*
వన్దు తిఅవాయ్ మగిళ్న్దేలో రెమ్బావాయ్ 18

మద : మదజలము, ఉన్దు : స్రవించుచుండెడి, కళిత్తన్ : ఏనుగువంటి బలముగలవాడును, ఓడాద : శత్రువులకు వెనుదీయని, వలియన్ : బలముకల, నన్దగోపాలన్ : నన్దగోపునియొక్క మరుమగళే : కోడలా ! నప్పిన్నాయ్ : నప్పిన్న పిరాట్టి ! కన్దమ్ : సుగన్ధము, కమళుమ్ : పరిమళించుచున్న, కుళ్లీ : కుంతలములుగల ఓ అమ్మా ! కడై : తలుపును, తిఅవాయ్ : తెఱువుము, ఎఙ్గుమ్ : సర్వదిక్కులయందును, కోళ్లీ : కోళ్ళు, వన్దు : (వచ్చి) వ్యాపించి, అళైత్తనకాణ్ : కూయుచున్నవి చూడు, మాదవిప్పన్దల్మేల్ : జాజిపందిరిపైన, కుయిల్ : కోకిలలయొక్క, ఇనఙ్గల్ : సమూహములు, పల్కాల్ : పలుమాఱులు, కూవినకాణ్ : కూయుచున్నవి చూడు, వన్దు : బంతితో, ఆర్ : అమరియున్న, విరలి : వ్రేళ్ళుగలదానా ! ఉన్ : నీయొక్క మైత్తునన్ : నాయకుడగు శ్రీకృష్ణునియొక్క పేర్ : తిరునామములను, పాడ : మేము కీర్తించుచుండగా, శీర్ : సంపదచేత, ఆర్ : పూర్ణమైన, వళై : (హస్తములలో ధరించియుండు) కంకణములు, ఒలిప్ప : ధ్వనిచేయునట్లు, మగిళ్న్దు : సంతోషించి, వన్దు : వచ్చి, శెన్దామరై క్కైయ్యాల్ : ఎఱ్ఱమందారంవంటి(మృదువైన) హస్తముచేత, తిఅవాయ్ : (తలుపును) తెరువుము.

తా॥ ఆండాళ్ళమ్మగారు ముందుపాశురమున నన్దగోపాలుని తిరుమాళిగకు వేంచేసి అక్కడనున్న వారిని లేపునట్టి క్రమము యుక్తముగాదని తలంచి శ్రీకృష్ణుని కత్యంతప్రియురాలును, తమకు పురుషకారిణియైన నప్పిన్నై పిరాట్టిని ముందు బెట్టుకొని పోయి లేపుటయే ఉచితమని తలంచి "మదమును స్రవించుచుండెడి యేనుగులను గలవాడును, మఱియు నేనుగులను త్రోయునట్టి బలముగలవాడును,

తనకెదురులేని భుజబలము గలవాడునైన నన్దగోపాలునియొక్క కోడాలా !" అనియు, "సుగంధముచే మిక్కిలి పరిమళించుచున్న కుంతలములు గలిగిన ఓ నప్పిన్నై పిరాట్టీ" అనియు సంబోధించి లేపగా, ఆమె తెల్లవారిసందుకు దృష్టాంతమేమి ? అని ప్రశ్నించగా, "కోళ్ళు సర్వదిక్కులయందును గూయుచున్నవి" అనియు, "జాజిపందిరి మీదనున్న కోకిల సమూహములు మేల్కొని పలుమాఱు కూయుచున్నవి" బంతిచే నమరియున్న వ్రేళ్ళుగలిగిన అమ్మా ! నీకు భర్తయైన శ్రీకృష్ణుని తిరునామములను పాడుటకొఱకు వచ్చినాము. సంపదచే మిక్కిలియొప్పుచున్న యెఱ్ఱతామరలవంటి నీ హస్తములందున్న కంకణములు ధ్వనిచేయునట్లు సంతోషించుచు వచ్చి తలుపు తీయుమా !" యని ప్రార్థించుచున్నారు.

అవ. నప్పిన్నపిరాట్టి తలుపు తెఱచుటకు లేపగా గోపికలకు ఈమె తనకన్న ముందు పడగూడదని లేపనీయకున్న శ్రీకృష్ణుని మేల్కొలిపియును, అతడు మారుమాట్లాడక మౌనముగ నుండుటను గ్రహించి ఆండాళ్ళమ్మగారు శ్రీకృష్ణుని లేపుమని మరల నప్పిన్నపిరాట్టిని లేపుచున్నారు.

కుత్తువిళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిల్మేల్❋
మెత్తెన్ఱ పఞ్చశయన త్తిన్మేలేఱి
క్కొత్తలర్ పూఙ్గుழల్ నప్పిన్నై కొంగైమేల్❋
వైత్తుక్కిడన్ద మలర్మార్బా ! వాయ్ తిఱవాయ్❋
మైత్తడం కణ్ణినాయ్ ! నీయున్ మణాళనై❋
ఎత్తనై పోదుమ్ తుయిలెళ వొట్టాయ్కాణ్ !❋
ఎత్తనై యేలుమ్ పిరివాత్తగిల్లాయాల్❋
తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్ 19

కుత్తువిళక్కు : గుత్తిదీపములు, ఎరియ : ప్రకాశించుచుండగా, కోట్టుక్కాల్ : దంతపుకాళ్ళుగల, కట్టిల్మేల్ : మంచముపై, మెత్తెన్ఱ : మృదువైన, పఞ్చశయనత్తిన్మేల్ : సౌందర్యము, శైత్యము, మార్దవము, ధావళ్యము, పరిమళము అను ఐదు గుణములుగల పడకపై, ఏఱి : ఎక్కి కొత్తు : గుత్తులు గుత్తులుగా,

అలర్ : వికసించిన, పూమ్ : పుష్పములు ధరించిన, కుళ్ఱల్ : కుంతలములుగల నప్పిన్నైపిరాట్టియొక్క, కొంగై : స్తనములను, మేల్వైత్తు : తన వక్షస్థలముపై నుంచుకొని, కిడన్ద : శయనించుచున్న, మలర్మార్బా : విశాలమైన వక్షస్థలముగలవాడా ! వాయ్ : నోటిని, తిఱవాయ్ : తెరచి(యొకవార్త) చెప్పుమా, మై : కాటుకచే నలంకరింపబడిన, తడంకణ్ణినాయ్ : విశాలములైన నేత్రములుగల నప్పిన్నపిరాట్టి ! నీ : నీవు, ఉన్మణాళనై : నీ పెనిమిటియైన శ్రీకృష్ణుని, ఎత్తనైపోదుమ్ : ఎంతకాలమైనను, తుయిల్ : నిద్రనుండి, ఎళ : లేచునట్లుగా, ఒట్టాయ్కాణ్ : నమ్మతింపవుగదా ! ఎత్తనైయేలుమ్ : ఎంతమాత్రమున్ను, పిరివు : ఎడబాటును, ఆత్తకిల్లాయి : సహింపనిదానవు, ఆల్ : అయ్యో, తత్తువమన్షు : నీవు యిట్లుండుట నీస్వభావమునకు తగినదికాదు, తకవుఅన్షు : నీ స్వరూపమునకు తగినదిన్నికాదు.

తా॥ బంగారు దీపస్తంభములయందు దీపములు ప్రకాశించుచుండగా దంతపుకాళ్ళుగల మంచముమీదను, సౌందర్యము, చల్లదనము, మెత్తని, తెలుపు, పరిమళము అనబడు నైదుగుణములుగల మృదువైన పడక మీద వెక్కి వికసించిన పుష్పముల గుత్తులను కొప్పునగల నప్పిన్నపిరాట్టియొక్క స్తనములను మీదనిడుకొని కౌగిలించుకొని శయనించియున్న విశాల వక్షస్థలముగల స్వామీ ! నోఱు తెఱచి మాతో మాట్లాడరాదా ! యనిన, అందు కవకాశ మివ్వకున్న నప్పిన్నపిరాట్టియొక్క మనోభావమును గ్రహించి కాటుకచేత నలంకరింప బడిన నేత్రములుగల ఓ నప్పిన్నైపిరాట్టీ ! నీవు నీభర్తను ఒక్క క్షణకాలమైనను నిద్రలోనుండి లేచువట్లు సమ్మతింపవుగదా ! వాని విశ్లేషంబును సహింపజాలవు. ఏమి ఆశ్చర్యము ! ఇది నీ స్వరూప స్వభావములకు తగదు అని ఆండాళ్ళమ్మ యాసతిచ్చుచున్నారు.

అవ. శ్రీకృష్ణునకును, మాకును, ఆధారమగు నీవు మమ్ములను స్నానము చేయింపుమని శ్రీకృష్ణ నీళాదేవు లిద్దరను లేపుచున్నారు.

ముపత్తుమూవర్ అమరర్కు మున్శెన్షు

కప్ప న్దవిర్కుం కలియే ! తుయిలెళాయ్

శెప్పముడైయాయ్ ! తిఱలుడైయాయ్ ! శెత్తార్కు
వెప్పం కొడుక్కుమ్ విమలా ! తుయిలెళాయ్
శెప్పెన్న మెన్ములై చ్చెవాయి చ్చిరుమరుఙ్గుల్
నప్పిన్నై నంగాయ్ ! తిరువే ! తుయిలెళాయ్
ఉక్కముం తట్టొళియుమ్ తన్దు, ఉన్ మణాళనై
ఇప్పోదే యెమ్మై నీరాట్టేలో రెమ్బావాయ్ **20**

ముప్పత్తుమూవర్ : ముప్పదిమూడుకోట్ల, అమరర్కు : దేవతలకు, మున్ : (ముప్పు వచ్చుటకు) ముందుగా, శెన్ఱు : పోయి, కప్పమ్ : (వారియొక్క) భయమును, తవిర్కుమ్ : పోగొట్టునట్టి, కలియే : బలముగలవాడా ! తుయిలెళాయ్ : మేల్కొనుము, శెప్పముడైయాయ్ : ఆశ్రితులను రక్షించువాడా ! తిఱలుడైయాయ్ : వారి విరోధులను తిరస్కరించునట్టి సామర్థ్యముగలవాడా ! శెత్తార్కు : ఆశ్రిత విరోధులకు, వెప్పమ్ : తాపమును, దుఃఖమును, కొడుక్కుమ్ : ఇచ్చునట్టి, విమలా : నిర్మలుడా ! తుయిలెళాయ్ : నిద్రమేల్కొనుము, శెప్పుఎన్న : బంగారు కలశమువంటి, మెన్ : మృదువయిన, ములై : స్తనములును, శెవ్వాయ్ : పగడమువంటి ఎఱ్ఱని అధరమును, చిఱుమరుఙ్గుల్ : సన్నని నడుముగల, నప్పిన్నై : నప్పిన్నై యనుపేరుగల, నంగాయ్ : పూర్ణురాలా ! తిరువే : ఓ మహాలక్ష్మీ! తుయిలెళాయ్ : నిద్రమేల్కొనుము, ఉక్కముమ్ : మా నోమునకు ఉపకరణమగు ఆలవట్టమును(విసనకఱ్ఱను), తట్టొళియుమ్ : కంచుతో చేయబడిన అద్దమును, ఉన్మణాళనై : నీ పెనిమిటియైన శ్రీకృష్ణుని, తన్దు : ఒసగి, ఎమ్మై : విరహముచే కృశించియున్న మమ్ములను, ఇప్పోదే : ఇప్పుడే, నీరాట్టు : తీర్థమాడింపుము.

తా॥ "ముప్పది మూడుకోట్ల దేవతలకును సంభవించు నాపదలకు ముందుగా బోయి వారియొక్క ఆపదలను పోగొట్టునట్టి బలముకలవాడా ! నిద్రమేల్కొనుము. మనోవాక్కాయంబు లేకీభవించి యుండునట్టి ఆర్జవ గుణముగలవాడా ! ఆశ్రితుల విరోధులకు దుఃఖమును గలుగజేయునట్టి నిర్మలుడా! నిద్రలోనుండి లెమ్మా !" యనియును పలుమారు బలుకరింపగా ప్రత్యుత్తర మేమియు నివ్వకుండిన, ఇక పిరాట్టి వలననే కార్యము జేసికొనవలయునని తలంచి "బంగారు

కలశములవంటి మృదువైన స్తనములును, ఎఱ్ఱని అధరమును, సన్నని నడుము కలిగి నప్పిన్నైయను తిరునామముగల పూర్ణురాలా ! ఓ మహాలక్ష్మీ ! నీవు నిద్రమేల్కొనుమా !" యని స్తుతించి "ముందుగా మాకు విసనకఱ్ఱను, అద్దమును నొసంగి యిప్పుడే మమ్ములను నీ పెనిమిటితో గూడ తీర్థమాడించి సుఖింప జేయుమా!" యని ప్రార్థించుచున్నారు.

అవ. నీళాదేవి "నేనూ మీలోనొకతెనేగదా ! అందరమును గూడి శ్రీకృష్ణుని ప్రార్థింతము" అనగా అందరును గలసి గుణానుసంధానముతో శ్రీకృష్ణుని లేపుచున్నారు.

ఏత్తకలఙ్గల్ ఎదిర్పొఙ్గి మీదళిప్ప
మాత్తాదే పాల్శోరియుమ్ వళ్ళల్ పెరుమ్పశుక్కళ్
ఆత్తప్పడైత్తాన్ మగనే ! అఱివుఱాయ్
ఊత్తముడైయాయ్ ! పెరియాయ్ ఉలగినిల్
తోత్తమాయ్ ! నిన్ఱశుడరే ! తుయిలెళాయ్
మాత్తార్ ఉనక్కు వలితొలైన్దు ఉన్ వాశఱ్కణ్
ఆత్తాదువన్దు ఉన్ అడి పణియు మాపోలే
పోత్తియామ్ వన్దోం పుగళ్న్దేలో రెమ్బావాయ్ 21

ఏత్తకలఙ్గల్ : పాలుపితుకుటకై పెట్టిన భాండములు, ఎదిర్పొఙ్గి : ఎదురుగా పొఙ్గి, మీదళిప్ప : పైకిపొర్లి పోవునట్లు, మాత్తాదే : ఎడతెగక, పాల్ : క్షీరమును, శొరియుమ్ : స్రవించునట్టి, వళ్ళల్ : ఔదార్యముకల, పెరుమ్ : గొప్పవైన, పశుక్కళ్ : పశువులు, ఆత్త : సమృద్ధిగా, పడైత్తాన్ : సంపాదించిన నన్దగోపుని యొక్క మగనే : ప్రియమైన పుత్రుడా ! అఱివురాయ్ : మేలుకొనుము, ఊత్తముడైయాయ్: నమ్మినవారిని కాపాడుటయందు శ్రద్ధగలవాడా ! పెరియాయ్ : గొప్పవాడా ! ఉలగినిల్ : (ఈ) లోకమునందు, తోత్తమాయ్ నిన్ఱ : (ఆశ్రితులను రక్షించుటకు) అవతరించియున్న, శుడరే : తేజోరూపుడా ! తుయిలెళాయ్ : నిద్రలోనుండి మేలుకొనుము, ఉనక్కు : నీకు, మాత్తార్ : శత్రువులు, వలి : బలమును, తొలైన్దు : పోగొట్టుకొని, ఉన్ : నీయొక్క, వాశఱ్కణ్ : వాకిలి

యందు, ఆత్తాదు : వేరుగతిలేక, వన్దు : వచ్చి, ఉన్నడి : నీయొక్కపాదములను, పణియుమాపోలే : సేవించునటులనే, యామ్ : మేమును, పుగళ్న్దు : నీయొక్క కల్యాణగుణములను గీర్తించి, పోత్తి : మంగళాశాసనము చేయుటకు, వన్దోమ్ : వచ్చియున్నాము.

తా॥ "పాలుపితుకుటకై పెట్టిన భాండము లన్నియు నిండి క్రిందకు పొర్లిపోవునట్లు క్షీరమును తమంతట తాము స్రవించునట్టి ఔదార్యముగల గొప్పపశువులను సమృద్ధిగా గలిగియున్న నందగోపాలుని పుత్రుడా ! మేలుకొనుమా! యనియు, వేదములందు మిక్కిలి అధికముగా ప్రతిపాదింపబడ్డ గొప్పవాడా ! లోకమందు ఆశ్రితులను రక్షించుటకు అవతరించిన తేజోరూపుడా ! నిద్రనుండి లెమ్మా !" యనియు, "నీకు శత్రువులు ఎదురుగా నిల్వలేక యోడి వేరుగతిలేక దీనులై నీ సన్నిధికి వచ్చి నీ పాదముల నాశ్రయించు నటులనే, మేమును నీయొక్క కల్యాణగుణగణములను గీర్తించుచు మంగళాశాసనము చేయునిమిత్తమై వచ్చినాము" అనియు శ్రీకృష్ణుని సన్నిధియందు విన్నపము చేయుచున్నారు.

అవ. ముందు తమ యభిమాన శూన్యతను జెప్పి యిందు వానికే శేషభూతులము అనుచున్నారు.

అజ్గణ్ మాఞాలత్తరశర్❊ అభిమాన
బజ్గమాయ్ వన్దునిన్ పళ్ళికట్టిత్కీళే❊
శజ్గమిరుప్పార్పోల్ వన్దుతలై ప్పెయ్‌దోమ్❊
కిజ్గిణివాయ్‌చ్చెయ్‌ద తామరై ప్పూప్పోలే❊
శెజ్గణ్ శిఱిచ్చిఱిదే యెమ్మేల్ విళ్ళియావో❊
తిజ్గళుం ఆదిత్తియను మెళున్దాఱ్పోల్
అజ్గణిరణ్డుజ్కొణ్డు ఎజ్గళ్‌మేల్ నోక్కుదియేల్❊
ఎజ్గళ్‌మేల్శాప మిళ్ళన్దేలో రెమ్బావాయ్ 22

అమ్ : సుందరమైన, కణ్ : ప్రదేశములుగల, మా : మిక్కిలి గొప్పదయిన, ఞాలత్తు : పృథివియందలి, అరశర్ : రాజులు, అభిమాన బజ్గమాయ్ : తమయొక్క అహంకార మమకారముల నణచుకొని, వన్దు : వచ్చి, నిన్ : నీయొక్క, పళ్ళికట్టిల్

కీళే : పర్యంకమునకు క్రిందిభాగమున, శఙ్గమ్ : గుంపులుగా, ఇరుప్పార్ పోల్ : ఉండువారివలె, వన్దు : (మేమును నీవుండు చోటునకు) వచ్చి, తలైప్పెయ్‌దోమ్ : చేరితిమి, కిఙ్గిణివాయ్‌శెయ్‌ద : చిన్నగజ్జెలయొక్క నోళ్ళవలె వికసించిన, తామరైప్పూప్పోలే : తామరపుష్పమువలె, శెఙ్గణ్ : ఎఱ్ఱగానుండెడు నేత్రములను, శిఱిచ్చిఱిదే : మిక్కిలి కొంచెమైనను, ఎమ్మేల్ : మామీద, విழியావో : ప్రసరింపజేయువా ? తిఙ్గళుమ్ : చంద్రుడును, ఆదిత్తియనుమ్ : సూర్యుడును, ఎళున్దాఱ్పోల్ : ఉదయించినట్లున్న, అమ్ : సుందరమయిన, కణ్ : నేత్రములు, ఇరణ్డుంకొణ్డు : రెండిటినిగొని, ఎఙ్గళ్‌మేల్ : మాపై, నోక్కుదియేల్ : నీచూపు పడినచో, ఎఙ్గళ్‌మేల్ : మామీదనున్న, శాపమ్ : పాపము, ఇழிన్దు : నశించును.

తా॥ ఓస్వామీ ! గొప్పదయిన పృథివియందున్న రాజులు తమ అహంకార మమకారములను అణచుకొని వచ్చి, దేవరవారి సింహాసనము క్రింద గుంపు గూడియున్నవారివలె, మేమును మీసన్నిధికి వచ్చి చేరితిమి. గాన ఎఱ్ఱమందార పూవువలె నొప్పుచున్న నేత్రములు కొంచెమైనను మామీద బ్రసరింపజేయరాదా ! చంద్రసూర్యులుదయించినట్లున్న అందమైన నేత్రముల రెండింటిచే మమ్ముల గటాక్షించిన మాపాపములు తొలగునని శ్రీకృష్ణుని అందరును వేడుకొనుచున్నారు.

అవ. శ్రీకృష్ణుడు గోపికలను ఊరడించి శాంతపరచగా, వారు "మా కార్యమును కృపజేసి విచారింప వలయును"అనుచున్నారు.

❋ మారిమలై ముழைఞ్జిల్ మన్నిక్కిడన్దుఱఙ్గుమ్❋
శీరియ శిఙ్గం అఱివుత్తు త్తీవిழிత్తు❋
వేరిమయిర్ పొఙ్గ వెప్పాడుమ్ పేర్‌న్దుదఱి❋
మూరినిమిర్‌న్దు ముழఙ్గిప్పుఱప్పట్టు❋
పోదరుమాపోలే నీ పూవై ప్పూవణ్ణా !❋ ఉన్
కోయిల్ నిన్ఱు ఇఙ్గనే పోన్దరుళి❋ కోప్పుడైయ
శీరియ శిఙ్గాసనత్తు ఇరున్దు❋ యామ్‌వన్ద
కారియం ఆరాయ్‌న్దరుళేలో రెమ్బావాయ్

మారి : వర్షాకాలమందు, మలై : పర్వతముయొక్క, ముళ్ళిఞ్జిల్ : గుహయందు, మన్ని : అమరికగా, కిడన్దు : పడుకొని, ఉఱఙ్గుమ్ : నిద్రబోవుచున్న, శీరియ : వీరత్వముగల, శిఙ్గమ్ : సింహము, అఱివుత్తు : మేలుకొని, తీ : అగ్ని కణములు పడునట్లు, విళ్ళిత్తు : చూచి, వేరి : జాతికితగిన పరిమళముతో గూడుకొనిన, మయిల్ : మెడమీద నుండెడి కేసరములు, పొఙ్గ : లేచినిలుచునట్లు జేసి, ఎప్పాడుమ్ : నాలుగుదిక్కులయందును, పేర్న్దు : లేచి శరీరమునుచాచి కదిలించి, ఉదరి : ధూళిని దులుపుకొని, మూరి : గర్జించి, నిమిర్న్దు : శరీరమును వకటిగా సాగదీసి సోమరితనమును వదలి, ముళ్ళఙ్గి : గర్జించి, పురప్పట్టు : బయటికి వెడలి, పోదరుమా పోలే : వచ్చునటులనే, నీ : నీవును, పూవైప్పూ : నల్లని అతసీ పుష్పమువంటి, వణ్ణా : తిరుమేని వర్ణముగల స్వామీ ! ఉన్ : నీయొక్క, కోయిల్నిన్ఱు: శయనగృహమునుండి, ఇఙ్గనే : ఈ మణిమంటపమునకు, పోన్దరుళి : కృపతో వేంచేసి, కోప్పుడైయ : జయప్రదమైన, శీరియ : శ్రేష్ఠమైన, శిఙ్గాసనత్తు : సింహాసనమునందు, ఇరున్దు : కూర్చుండి, యామ్ : మేము, వన్ద : వచ్చిన, కారియమ్ : కార్యమును, ఆరాయన్దు : విచారించి, అరుళ్ : కృపజేయుము.

తా॥ అతసీకుసుమమువలె నల్లని తిరుమేని కాంతిగల స్వామీ ! వర్షాకాలమందు పర్వత గుహలయందమరికగా పడుకొనియున్న సింహము మేల్కొని, యగ్నిజ్వాలవంటి చూపులతో నలుదిక్కులు చూచుచు నవయవముల గదలించుకొని నీల్గిలెస్సగా సాగించి గర్జించి బయటికి వచ్చునటులనే నీవును నీ శయన గృహమునందుండి యీ మణిమంటపమునకు విజయము చేసి జయప్రదమైన దివ్య సింహాసనమందు గూర్చుండి మేము వచ్చిన కార్యమును విచారించి కృపజేయుమాయని ప్రార్థించుచున్నారు.

అవ. గోపికలు కోరినరీతిగా శ్రీకృష్ణుడు శయనగృహమునుండి సింహాసనముండు చోటికి వేంచేయుచుండగా గోపికలు, పూర్వము దండకారణ్యమున మునులు శ్రీరాముని చూచినవెంటనే "రాక్షసులవలన మనకు గలిగిన

పరాభవములను మొరపెట్టవలయును" అని తలచి యుండినవారు శ్రీరాముని చూచినవెంటవే తాము చెప్పవలసినవి మరచి శ్రీరామునకు మంగళాశాసనములు చేసినట్లు, తమ మనోరథముల మరచి "ఈ మృదువైన శ్రీపాదములతోనా నడచి రమ్మనుట" అని చింతించి శ్రీకృష్ణునిపాదపద్మములను తమ శిరమున వహించి, కండ్లకు అద్దుకొని మూడులోకముల గొలచినదియు, శకటాసురుని ఎగసితన్నినదియు తలంచి వ్యాకులపడి శ్రీపాదమునకు ఏవిధమైనకీడు రాకూడదని కోరి ఈ పాశురముచేత మంగళాశాసనము చేయుచున్నారు.

❋ అన్రు ఇవ్వులగం అళన్దాయ్ ! అడిపోత్తి❋
శెన్రఙ్గు త్తెన్నిలంగై శెత్తాయ్ ! తిరల్పోత్తి❋
పొన్రచ్చగడమ్ ఉదైత్తాయ్ ! పుగళ్ పోత్తి❋
కన్రుకుణిలా వెఱిన్దాయ్ ! కళ్లల్ పోత్తి❋
కున్రుకుడైయాయ్ ఎడుత్తాయ్ ! కుణమ్పోత్తి❋
వెన్రుపగై క్కెడుక్కుమ్ నిన్కైయిల్ వేల్పోత్తి❋
ఎన్రెన్రు ఉన్ శేవగమే యేత్తి ప్పఱై కొళ్వాన్❋
ఇన్రు యామ్ వన్దోమ్ ఇరఙ్గేలో రెమ్బావాయ్ 24

అన్రు : వామనావతార కాలమందు (మహాబలివద్ద వామనమూర్తివై మూడడుగులు యాచించి), ఇవ్వులగమ్ : ఈ లోకములను, అళన్దాయ్ : (రెండడుగులలో) కొలిచిన స్వామీ ! అడి : మీ పాదారవిందములకు, పోత్తి : మంగళంబగుగాక, అఙ్గు : (శ్రీరామావతార కాలమున) రావణుడున్న చోటికి, శెన్రు : వేంచేసి, తెన్ : సుందరమైన, ఇలంగై : లంకను, శెత్తాయ్ : నశింపజేసిన స్వామీ ! తిఱల్ : మీ పరాక్రమమునకు, పోత్తి : మంగళంబగుగాక, పొన్ర : నశించునట్లుగా, శగడమ్ : శకటాసురుని, ఉదైత్తాయ్ : పాదముచే దన్నిన స్వామీ! పుగళ్ : మీయొక్క కీర్తికి, పోత్తి : మంగళంబగుగాక, కన్రు : దూడరూపమై వచ్చిన వత్సాసురుని, కుణిలా : గోణిబిళ్ళవలె, ఎఱిన్దాయ్ : కపిద్ధాసురుని మీదకు ఎగురువేసిన స్వామీ ! కళ్లల్ : మీ తిరువడిగళ్ళకు, పోత్తి : మంగళంబగుగాక,

కున్రు : గోవర్ధన పర్వతమును, కుడైయాయ్ : గొడుగుగా, ఎడుత్తాయ్ : ఎత్తిన స్వామీ ! కుణమ్ : మీ కృపాగుణమునకు, పోత్తి : మంగళంబగుగాక, వెన్రు : శత్రువులను జయించి, పగై : ద్వేషమును, కెడుక్కుమ్ : నశింపజేయునట్టి, నిన్ : నీయొక్క, కైయిల్ : శ్రీహస్తమందున్న, వేల్ : బల్లెమునకు, పోత్తి : మంగళంబగుగాక, ఎన్రెన్రు : అని ఈ ప్రకారము మంగళాశాసవముజేసి, ఉన్ : నీయొక్క, శేవగమే : వీరచరిత్రమునే, ఏత్తి : కొనియాడి, యామ్ : దాసులమైన మేము, ఇన్రు : నేడు, పఱై : వాద్యవిశేషమును, కొళ్వాన్ : లభించుకొనుటకు, వన్దోమ్ : వచ్చినాముగాన, ఇరఙ్గు : కృపజేయుము.

తా॥ దీనికి ముందు పాశురంబున శ్రీకృష్ణుని రత్నసింహాసనమునందు వేంచేసి తాము వచ్చిన కార్యమును విచారించి కృపచేయ వలయునని గోపికలు ప్రార్థింపగా నాతడు ఆ ప్రకారమే వేంచేయుచుండగ వాని దివ్యమైన తిరువడిగళ్ళను గూర్చియు వాని శ్రీహస్తమందున్న దివ్యాయుధమును గూర్చియు, ఆండాళ్ళమ్మగారు తక్కిన గోపికలతోడగూడి మంగళాశాసనము చేయగా అతడును మీకు కావలసివ దేమియనిన వాద్యవిశేషమను పురుషార్థమును లభించుట కొఱకు నేడు నీ సన్నిధికి వచ్చినాము. గావున దానిని కృపజేయుడని ప్రార్థించుచున్నారు.

అవ. మీకు కావలసిన చేమని యడుగగా మాకేచేని ప్రతిబన్ధకములున్నచో పోగొట్టి మమ్ము అంగీకరించవలయు ననుచున్నారు.

ఒరుత్తి మగనాయ్ పిఱన్దు ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తువళర॰
త్తరిక్కిలానాగిత్తాన్ తీఙ్గు నినైన్ద,
కరుత్తైపిశైప్పిత్తు క్కఞ్జన్ వయిత్తిల్॰
నెరుప్పెన్న నిన్ర నెడుమాలే ! యున్నై
యరుత్తిత్తు వన్దోమ్, పఱై తరుదియాగిల్
తిరుత్తక్క శెల్వముమ్ శేవగముమ్ యామ్పాడి
వరుత్తమ త్తీర్న్దు మగిళ్న్దేలో రెమ్బావాయ్ 25

ఒరుత్తి : అద్వితీయమైన దేవకీపిరాట్టియొక్క, మగనాయ్ : పుత్రుడవై, పిఱన్దు : అవతరించి, ఓరిరవిల్ : ఒకేరాత్రియందే(బృందావనమున నందగోపుని

యింటికిజేరి), ఒరుత్తి : అద్వితీయమైన యశోదాదేవియొక్క, మగనాయ్ : పుత్రుడవై, ఒళిత్తు : ఏకాంతముగా, వళర : వృద్ధిబొందుచుండగా, తాన్ : ఈ సంగతివినిన కంసుడు తాను, తీజ్గు : శ్రీకృష్ణుని ఎట్లయినను చంపుటయను దోషమును, నినైన్ద : తలంచిన, కఞ్జన్ : కంసునియొక్క, కరుత్తై : అభిప్రాయమును, పిళైప్పిత్తు : వ్యర్థపఱచి, వయిత్తిల్ : కంసునిగర్భమందు, నెరుప్పెన్న : అగ్నివలె, నిన్ఱ : నిలచియున్న, నెడుమాలే : వ్యామోహస్వరూపుడా, ఉన్నై : నిన్ను, అరుత్తిత్తు : పురుషార్థమును యాచించుటకు, వన్దోమ్ : వచ్చినాము, పఱైతరుదియాగిల్ : మాయొక్క మనోరథమును నెరవేర్చి పురుషార్థమును ఇచ్చినట్టయిన, తిరుత్తక్క శెల్వముమ్ : లక్ష్మియునాశపడతగిన నీ సంపదయును, శేవగముమ్ : పరాక్రమమునున్ను, యామ్ : మేము, పాడి : కీర్తించి, వరుత్తముమ్ : సుఖ దుఃఖమంతయు, తీర్న్ద : పోయి, మగిళ్న్దు : సంతోషించెదము.

తా॥ ఒకరాత్రియందే దేవకీదేవికి బుత్రుడవై యవతరించి ఆ రాత్రియందే గోకులమున నందగోపుని భవనమునకు జేరి యశోదపిరాట్టికి బుత్రుడవై ఏకాంతముగ పెరుగుచుండగా వోర్వలేనివాడై నీవిషయమందు దోషమును తలంచిన కంసుని దురభిప్రాయమును వ్యర్థము చేసియు, వాని గర్భమందు నగ్నివలె వ్యాపించిన స్వామీ ! నీయొద్ద పురుషార్థమును అర్థించుటకు మేము ఆశ్రయించితిమి, మా మనోరథములను నెరవేర్చి పురుషార్థమును యిచ్చినట్లయిన పిరాట్టియు నాశపడదగిన నీ నంపదను నీ వీరచరిత్రమును బలుమాఱు కీర్తించి మా దుఃఖమంతయు తీఱీ మేము సంతోషించెదము అని శ్రీకృష్ణుని సన్నిధియందు విన్నపము చేయుచున్నారు.

అవ. నాయొక్క పంశ్లేషమునందే మిగుల వుత్సాహముగల మీకు యేమి అపేక్షితము? దానికి కారణమేమి? అని శ్రీకృష్ణుడు అడుగగా, వారు "స్వామీ ! మీయొక్క శుభనామములను కీర్తించుటకు హేతువైన యీ నోమును ప్రస్తావించిన యాదవులకు ఉపకారస్మృతిగ యీ నోమునకు వలయు పరికరములను యొసంగ వలయునని ప్రార్థించుచున్నారు.

మాలే ! మణివణ్ణా !మార్గళినీరాడువాన్
మేలైయార్ శెయ్వనగళ్ వేణ్డువనకేట్టియేల్*

ఞాలత్తైయెల్లామ్ నడుఙ్గ మురల్వన❋
పాలన్న వణ్ణత్తుఉన్ పాఞ్చశన్నియమే❋
పోల్ వనశఙ్గఙ్గళ్ పోయ్ప్పాడుడై యనవే❋
శాలప్పెరుమ్పఱైయే పల్లాణ్డిశైప్పారే❋
కోలవిళక్కే ! కొడియే ! వితానమే !
ఆలినిలైయాయ్ ! అరుళేలో రెమ్బావాయ్ 26

మాలే : ఆశ్రితుల విషయమందు వ్యామోహము కలవాడా ! మణివణ్ణా : ఇంద్రనీలమువంటి శరీరవర్ణముగల స్వామీ ! ఆలినిలై యాయ్ం : మఱ్ఱియాకుమీద పవళించిన స్వామీ ! మార్గళి నీరాడువాన్ : ధనుర్మాసమునందు స్నానముచేయుటకు వచ్చినాము, మేలైయార్ : పూర్వులయొక్క, శెయ్వనగళ్ : అనుష్ఠానములను, వేణ్డువన్ : కావలసినవానిని, కేట్టియేల్ : వింటివేని వానిని చెప్పెదము, ఞాలత్తైయెల్లామ్ : లోకమంతయు, నడుఙ్గ : అదురునట్లుగా, మురల్వన : ఘోషించుచు, పాలన్న : పాలవలె తెల్లవైయొప్పుచున్న, వణ్ణత్తు : వర్ణముగల, ఉన్ : నీయొక్క, శఙ్గఙ్గళ్ : శంఖములనున్ను, పోయ్ప్పాడుడైయనవే : మిక్కిలి, పాఞ్చశన్నియమే : పాఞ్చజన్యమను శంఖమును, పోల్వన : పోలిన విశాలమైన గర్భముగల, శాల : మిక్కిలి ధ్వనిగలిగిన, పెరుమ్ : గొప్పదైన, పఱైయే : వాద్యవిశేషమునున్ను, పల్లాణ్డు : తిరుపల్లాణ్డును మంగళమును, ఇశైప్పారే : గానముచేయువారినిన్ని, కోలవిళక్కే : మంగళకరమైన దీపమునున్ను, కొడియే : ధ్వజమునున్ను, వితానమే : చాందినియున్నూ, అరుళ్ : కృపజేయుము (ఇమ్ము).

తా॥ ఇంద్రనీలములవలె యొప్పుచున్న తిరుమేని కాంతిగల ఓ ఆశ్రిత వ్యామోహశీలుడా ! ఓ వటపత్రశాయీ ! ఈ నోమునందు పెద్దలు అనుష్ఠించిన ప్రకారములను వింటివేని జెప్పుచున్నాము వినుమని బడంబఱచి లోకమంతయు నదురునట్లు ధ్వనిచేయునదియు, ధవళవర్ణముగలిగి నీహస్తమందున్న శంఖమువలెనే విశేష సన్నివేశముగల కొన్ని శంఖములనున్ను, మిక్కిలి శబ్దముగల గొప్పవాద్య

విశేషమునున్ను, తిరుప్పల్లాణ్డు గానముచేయువారలనున్ను, మంగళకరమైన దీపమునున్ను, ధ్వజమునున్ను, చాందానీని వీనినన్నింటిని మాకు గొఱతలేక చేయువలెనని ప్రార్థించుచున్నారు.

అవ. నోమునోచిన యెడల శ్రీకృష్ణునివల్ల పొందునట్టి పురుషార్థమును చెప్పుచున్నారు.

❋ కూడారై వెల్లుమ్ శీర్ గోవిన్దా ! ఉన్దన్నై
ప్పాడిపత్తై కొణ్డు యామ్పెఱు శమ్మానమ్
నాడుపుగళుమ్ పరిశినాల్ నన్నాగ
చ్చూడగమే తోళ్వళైయే తోడే శెవిప్పూవే
ప్పాడగమే యెన్ఱనైయ పల్కలనుమ్ యామణివోమ్
ఆడైయుడుప్పోమ్ అదన్పిన్నే పాల్శోఱు
మూడనెయ్ పెయ్దు ముళంగైవళివార
కూడియిరున్దు కుళిర్న్దేలో రెమ్బావాయ్ 27

కూడారై : నిన్నాశ్రయింపనివారిని, వెల్లుమ్ : జయించునట్టి, శీర్ : కల్యాణ గుణములుగల, గోవిన్దా : గోవిన్దుడా ! ఉన్దన్నై : నిన్నుగూర్చి, పాడి : స్తోత్రముజేసి, పఱై : నీ వద్దనుండి మాకు కావలసిన ప్రావ్యమును, కొణ్డు : తీసుకొని, యామ్ : మేము, పెరుమ్ : లభించెడి, శమ్మావమ్ : సన్మానమును, నాడు : దేశమంతయు, పుగళుమ్ : స్తోత్రముచేయునట్టి, పరిశినాల్ : బహుమానముచేత, నన్నాగ : లెస్సగా, శూడగమే : కంకణములు, తోళ్వళైయే : భుజకడియములు, తోడే : కర్ణాభరణములు, శెవిప్పూవే : కర్ణపుష్పములు, పాడకమే : పాదాభరణములు, ఎన్నుఅనైయ : అని యిట్లు చెప్పబడిన, పల్కలనుమ్ : అనేక విధములైన ఆభరణములను, యామ్ : మేము, అణివోమ్ : అలంకరించుకొందుము, ఆడై : విలువుగల చీరెలను, ఉడుప్పోమ్ : ధరించుకొన్దుము, అదన్పిన్నే : అటుతర్వాత, పాల్శోఱు : పాలతో జేరిన పరమాన్నము, మూడ : మునుగునట్లు, నెయ్పెయ్దు : నేతినిచేర్చి, ముళంగైవళి : ముంజేతి మార్గముగుండ,

వార : నెయ్యికారునట్లుగ భుజించి, కూడియిరున్దు : నీతోగూడియుండి, కుళిర్న్దు : విశ్లేషవ్యసనముతీర సుఖించెదము, ఉల్లముచల్లనౌను.

తా॥ అశ్రయించనివారిని జయించునట్టి కల్యాణగుణములుగల ఓ గోవిన్దా! నిన్ను స్తుతించి ప్రాప్యమునుగొని లభించెడి సన్మానమును దేశమంతయు గీర్తించునట్లు కంకణములను, భుజకీర్తులను, కర్ణాభరణములను, కర్ణపుష్పములను, పాదాభరణములను ఇవి మొదలుగాగల సమస్త తిరువాభరణములను అలంకరించు కొనెదము. విలువగల చీరెలను ధరించుకొనెదము. అటు తరువాత పాలతో జేరిన అన్నమును నేతినిజేర్చి ముంజేతి మార్గముగుండా నెయ్యికారునట్లు భుజించి నీతోగూడియుండి మాయొక్క తాపము చల్లనౌనట్లుగా ననుభవించి విశ్లేషవ్యసనము తీరి సుఖముగా నుండవలయునని యపేక్షించుచున్నాము.

అవ. మొదటిపాశురమునందు "నారాయణనే నమక్కే పఱైతరువాన్" అని సంగ్రహముగ జెప్పిన ప్రాప్యప్రాపకములు ఈ రెండు పాశురములచే వివరింప బడుచున్నవి. మేము లోకసమ్మతికై నోమునెపము నుంచుకొని ప్రవేశించితిమి. మాయొక్క మనోభిప్రాయము మీ పాదారవింద సేవయే. దీనిని కృపచేయ వలయు ననుచున్నారు.

❋ **కఱవైగళ్ పిన్శెన్టు కానమ్ శేర్న్దుణ్బోమ్**
అఱివొన్ఱుమిల్లాద ఆయర్ కులత్తు, ఉన్దన్నై
ప్పిఱవిప్పెఱున్దన పుణ్ణియమ్ నాముడైయోమ్
కుఱైవొన్ఱు మిల్లాత గోవిన్దా ! ఉన్దన్నోడు
ఉఱవేల్ నమక్కిఙ్గు ఒళ్ళిక్కఒళ్ళియాదు
అఱియాదపిళ్ళైగళోమ్ అన్బినాల్, ఉన్దన్నై
చ్చిరు పేరళైత్తనవుమ్ శీరి అరుళాదే
ఇఱైవా ! నీతారాయ్ పఱైయేలో రెమ్బావాయ్ **28**

కఱవైగళ్ : పశువులయొక్క, పిన్శెన్టు: వెనుకబోయి, కానమ్ శేర్న్దు : అడవినిజేరి, ఉణ్బోమ్ : శరీరపోషణార్థమై భుజించెదము, అఱివు : జ్ఞానము, ఒన్ఱుమ్ : కొంచెమైనను, ఇల్లాద : లేనటువంటి, ఆయ్

కులత్తు : గొల్లకులమందు, ఉన్దన్నై : నిన్ను, పిఱవిపిఱున్దన : సజాతీయుడవై యవతరించిన, పుణ్ణియమ్ : పుణ్యమును, నామ్ : మేము, ఉడైయాయ్ : కలవారమైతిమి, కుఱైవు : కొఱత, ఒన్ఱుమ్ : కొంచెమైనను, ఇల్లాద : లేనట్టి, గోవిన్దా : గోవిన్దుడా ! ఉన్దన్నోడు : నీతో, ఉఱవు : మాకువుండు సంబంధము, ఇఙ్గు : ఇక్కడ, నమక్కు : మనకు, ఒళిక్క : పోగొట్టుకొనుటకునూ, ఒళియాదు : పోనట్టిది, అఱియాద : తెలివిలేని, పిళ్ళైగళోమ్ : బాలికలము, అన్బినాల్ : ప్రేమచేత, ఉన్దన్నై : నిన్ను, శిఱుపేర్ : చిన్న పేరుచే, అళైత్తనవుమ్ : మేము పిలిచినంత మాత్రాన, నీ : ఆశ్రితవాత్సల్యముకల నీవు, శీరియరుళాదే : కోపించుకొనక, ఇఱైవా : సర్వస్వామియైన శ్రీకృష్ణా ! పఱై : వాద్యవిశేషమును (మాయొక్క అపేక్షితమును), తారాయ్ : కృపచేయుము.

తా॥ ఓ గోవిందా ! అడవినిజేరి పశువులను మేపి జీవించువారము, జ్ఞానశూన్యులైన గొల్లవారికులమందు నీయొక్క అవతారము గలిగినట్టి పుణ్యము గలవారము, నీకున్ను మాకున్ను గలిగియుండు ఈ సంబంధము తొలగించుకొన జూచినను తొలగునదికాదు. తెలివిలేని పిల్లలము, ప్రేమచే నిన్ను చిన్న పేర్లతో పిలిచినామని కోపగింపక సర్వస్వామియైన ఓ కృష్ణా ! మా యిష్టపురుషార్థమును కృపచేయవలయును. అని ఆండాళ్ళమ్మ గోపికలతో కలిసి శ్రీకృష్ణుని ప్రార్థించుచున్నారు.

అవ. ముందుపాశురములవలన వాద్యవిశేషాదుల నపేక్షించినవారు ఈ పాశురముచేత వానిని నిషేధించుచున్నారు. ఊరిలోయుండు వారికిగాను "నోము" అను వాక్యమును చెప్పి యిందు ప్రవేశించినామేగాని, నీ పాదములయందే నిత్య కైంకర్యమును చేయుటయే మా వుద్దేశ్యము. ఇక ఒకక్షణకాలమైనను సహింప జాలము. విషయాంతరములయందు మాకు వాసన గలుగకుండునట్లు కృపజేయ వలయును. తిరువాయ్‌మొళియందు యొదటి ప్రాప్యమును నిష్కర్షించి కడపట భాగవత శేషత్వమునసుభవించి ముగించినారు. ఈ గ్రంథమందు మొదటగదమ దశార్థము ననుభవించి అది స్థిరముగా నుండుటకును వృద్ధియగుటకును పై ప్రాప్యమును(కైంకర్యమును) చెప్పి ముగించుచున్నారు.

❋ శిత్తమ్ శిఱుకాలేవన్దు ఉన్నై చ్చేవిత్తు❋ ఉన్
పోత్తామరై యడియేపోత్తుమ్ పొరుళ్‌కేళాయ్
పెత్తంమేయ్త్తుణ్ణుం కులత్తిల్ పిఱన్దు నీ
కుత్తేవల్ ఎజ్గళై క్కొళ్ళామల్ పోగాదు❋
ఇత్తైప్పఱై కొళ్వా నన్నుకాణ్ గోవిన్దా
ఎత్తైక్కుమ్ ఏళేళు పిఱవిక్కుమ్, ఉన్దన్నోడు
ఉత్తోమేయావోం ఉనక్కే నామాట్చెయ్‌వోమ్❋
మత్తైనం కామజ్గళ్ మాత్తేలో రెమ్బావాయ్ 29

గోవిన్దా : గోవిన్దుడా ! శిత్తంశిఱుకాలే : మిక్కిలి ప్రాతఃకాలమందు, వన్దు : ఇచ్చటికివచ్చి, ఉన్నై : నిన్ను, శేవిత్తు : సేవించి, ఉన్ : నీయొక్క పొత్తామరై యడియే : సుందరమైన తిరువడిగళ్ళనే, పోత్తుమ్ : మంగళాశాసనము చేసెడు, పొరుళ్ : అభిప్రాయమును, కేళాయ్ : వినుము, పెత్తుమ్ : పశువులను, మేయ్త్తు : మేపి, ఉణ్ణుమ్ : భుజించెడి, కులత్తిల్ : గొల్లకులమందు, పిఱన్ద : అవతరించిన, నీ : నీవు, ఎజ్గళై : మానుండి, కుత్తేవల్ : అంతరంగ కైంకర్యమును, కొళ్ళామల్ : అంగీకరింపక, పోగాదు : పోగూడదు, ఇత్తై : ఈ, పఱై : వాద్యవిశేషమును, కొళ్‌వాన్ : లభించుట కొఱకు, అన్ఱుగాణ్ : కాదుసుమా! ఎత్తైక్కుమ్ : సర్వకాలముల యందును, ఏళేళ్ పిఱవిక్కుమ్ : ఏడేడు జన్మముల యందును, ఉన్దన్నోడు : నీతో, ఉత్తోమే : సంబంధముగల వారముగనే, యావోమ్ : అగుదుముగాక ! ఉనక్కే : నీకే, నామ్ : మేము, ఆళ్ : కైంకర్యమును, శెయ్‌వోమ్ : చేయగలవారముగాన, నమ్ : మాయొక్క, మత్తై : ఇతరములైన, కామజ్గళ్ : కోరికలను, మాత్తు : పోగొట్టుము.

తా॥ ముందు పాశురములయందు గోపికలు అపేక్షించుచు వచ్చిన వాద్యవిశేషమును, శ్రీకృష్ణుడొసంగగా వారు సేవించి మంగళాశాసనము చేసిన మా యభిప్రాయంబు ఈ వాద్యవిశేషము లభించుటకొఱకు గాదుసుమా ! పశువులే ధారకముగా జీవనము చేయుచున్న మాగొల్లకులమందు అవతరించిన నీవు మాకు అంతరంగ కైంకర్యముల నొసంగి మమ్ముల నంగీకరింప వలయును.

సర్వకాలములయందును ఎన్ని జన్మలెత్తినను నీ సంబంధము గలవారమై నీయొక్క కైంకర్యవృత్తియందే మెలంగుచుండునట్లు సంకల్పించ వలయును. దాని కన్యములైన మాయొక్క కోరికలను బోగొట్టవలయు ననుటయే అనగా విషయాన్తరములయందు మాకు వానన కలుగకుండునట్లు నీవు అనుగ్రహించుటయే మాయొక్క మనోభిప్రాయము అని విన్నపము జేయుచున్నారు.

అవ. మొదటి పాశురమున కాలమును, అధికారులయొక్క కార్యమునకు ప్రధానపురుషుడైన శ్రీకృష్ణుని కీర్తించి నోమున నవగాహించియు, 2వ పా. నోముయొక్క అంగములను విమర్శించి, 3వ పా. నోమునోచుటకు అనుమతి నిచ్చిన వారందరికి ఫలము సిద్ధించునని చెప్పి, 4వ పా. వర్షదేవుండైన పర్జన్యుని దేశమంతయు నెలకు ముమ్మారు వర్షము కురిపించునట్లు నియమించి 5వ పా. తమనోమునకు ప్రతిబంధకములైన పాపములు సర్వేశ్వరుని కీర్తించి ధ్యానించిన తమంతటతామే నశించుననియు, నోమునందు అందరును అన్వయించుడని కోరి, 6వ పా. మొదలు 15వ పా. వరకుండు పదిపాశురములచేత నోమునందవగాహించి తమకు సమానులైయుండు యౌవనాంగనలను మేల్కొలిపి పిదప అందరునుగూడి వందగోపుని తిరుమాళిగను కాపాడువారిని యశోదాదేవిని బలరాముని శ్రీకృష్ణుని మేలుకొల్పి, 18వ పా. నప్పిన్న పిరాట్టిని పలువిధము స్తుతించి మేల్కొల్పి, 19,20వ పా. శ్రీకృష్ణుని నప్పిన్న పిరాట్టిని చేర్చి మేలుకొలిపి, 21వ పా. మొదలు 22వ పా.వరకు శ్రీకృష్ణుని స్తోత్రముజేసి తమ్ములను కటాక్షించునట్లు వేడి, 23వ పా. శ్రీకృష్ణుని రత్నసింహాసవమునందు వేంచేయుడని ప్రార్థించి, 24వ పా. ఆసనమునకు చేందేయగా మంగళాశాసనము జేసి, 25వ పా. తాము అర్థించుటకు వచ్చినట్లు విన్నవించి, 26వ పా. నోమునకు వలసిన ఉపకరణములను విన్నవించి, 27వ పా. నోము నోచినందువలవ తాము పొందవలసిన సన్మానములను యపేక్షించి, 28వ పా. తాము నిరుపేదలమనియు, తమ చిన్నతనమును, అతనియొక్క గొప్పమహిమను, అతనికివి తమకునుయుండు సంబంధమును తెలిపి, తమ తప్పిదములను మన్నించమని వేడి, 29వ పా. తమయొక్క ముఖ్యవుద్దేశ్యములను వెల్లడిజేసి, వానిని నెరవేర్చమని నిర్బంధించగా శ్రీకృష్ణుడును "అట్లనే చేసెదను" అని చెప్పగా తమమనోరథ మీడేరునని సంతసించి ఆ వుద్దేశ్యములను స్థాపించి

ఇదివరలో పాయించిన యీ ప్రబంధమును యనుసంధించువారు సర్వేశ్వరుని కృపకు పాత్రులగుదురని ఈ కటపటి పాశురముచేత అండాళ్ళమ్మ ఆనతిచ్చుచున్నారు.

❀ వఙ్గక్కడల్ కడైన్ద మాదవనై కేశవనై
తిఙ్గళ్ తిరుముగత్తు చ్చెయిళైయార్ శెన్నిఱైఞ్జీ !❀
అఙ్గప్పఱైకొణ్డవాత్తై అణిపుదువై
పైఙ్గమల త్తణ్ తెరియల్ పట్టర్ పిరాన్ కోదైశొన్న❀
శఙ్గత్తమిళ్మాలై ముప్పదుం తప్పామే❀
ఇఙ్గు ఇప్పరిశురైప్పార్ ఈరిరణ్డు మాల్వరైత్తోళ్❀
శెఙ్గణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరుమాలాల్
ఎఙ్గుం తిరువరుళ్ పెత్తుఇన్బుఱువ రెమ్బావాయ్ 30

వఙ్గక్కడల్ : ఓడలుగల సముద్రమును, కడైన్ద : దేవతలకుగాను చిలికిన, మాదవనై : శ్రియఃపతిని, కేశవనై : కేశియను రాక్షసుని సంహరించిన శ్రీకృష్ణుని, తిఙ్గళ్ : చంద్రునివంటి, తిరుముకత్తు : తిరుముఖ మండలముగల, శెయిళైయార్ : మంచియాభరణములుగల గొప్పబాలికను, శెన్ఱు : వెళ్ళి, ఇఱైఞ్జి : స్తోత్రముజేసి, అఙ్గు : గోకులమందు, ఇప్పరిశు : ఈ ప్రకారముగా, అప్పఱై : ఆ పురుషార్థమును, కొణ్డ : తాముపొందిన, వాత్తై : వృత్తాంతమును, అణిపుదువై : ఆభరణమై విలసిల్లు శ్రీవిల్లిపుత్తూరునందు, పైంగమలమ్ : పసిడి బంగారమువంటి కాంతిగల కమలముల, తెరియల్ : మాలికగల, పట్టర్పిరాన్ : పెరియాళ్వారియొక్క, కోదై : పుత్రికయైన చూడికొడుత్తనాచ్చియారు, శొన్న : ఆసతిచ్చిన, శంగమ్ : సంఘముగానున్న, తమిళ్ : ద్రవిడరూపమైన, మాలై : శ్రీసూక్తిమాలికను, ముప్పదుమ్ : ముప్పదిపాటలను, తప్పామే : తప్పకుండా, ఇఙ్గు : ఈ లోకమందు, ఉరైప్పాఱై : అనుసంధించువారు, ఈరిరణ్డు : నాలుగై, మాల్వరై : గొప్పపర్వతమువలె యొప్పుచున్న, శెమ్ : ఎఱ్ఱగానుండు, కణ్ : నేత్రములుగల, తిరుముగత్తు : తరుముఖ మండలముగల, శెల్వ : సంపత్పూర్ణుడైన ఉభయ విభూతి నాయకుడైన, తిరుమాలాల్ : శ్రియః పతిచే, ఎఙ్గుమ్ : ఇహాలోకములయందు సర్వదేశముల యందును,

తిరువరుళ్ : పరిపూర్ణకృపను, పెత్తు : లభించి, ఇన్బమ్ : బ్రహ్మానందమును, ఉఱువర్ : పొందుదురు.

తా॥ గోకులమునందు చంద్రబింబ సదృశాననులై యొప్పుచున్న గోపబాలికలు, క్షీరాబ్ధిని దేవతలకుగాను చిలికిన మాధవుడును కేశవుండునైన శ్రీకృష్ణుని సన్నిధికిబోయి తాము పొందిన పురుషార్థ ప్రకారములు గుఱించి పెరియాళ్వార్ల పుత్రికయగు ఆండాళ్ళు ద్రవిడరూపముగా నానతిచ్చిన తిరుప్పావై యను శ్రీసూక్తి మాలికయగు ముప్పది పాశురములను తప్పకుండా యీ లోకమునందు అనుసంధించువారు "శ్రియఃపతియొక్క పరిపూర్ణ కృపకు పాత్రులై ఇహపర లోకమునందును బ్రహ్మానందము బొందెదరు గాక" అని శ్రీఆండాళ్ళమ్మగారు ఆనతిచ్చుచున్నారు.

ఇది తిరుప్పావై ప్రతిపద టీకా తాత్పర్యము

సమాప్తము

భగవత్సన్నిధిలో ఈ ప్రబంధమును అనుసంధించువారు చక్కని ఫలప్రాప్తిని గలిగి సర్వదా సుఖించుచుందురని శ్రీ పరాశర భట్టరువారు ఆనతిచ్చిన :-

శ్రీఆండాళ్ వాళి తిరునామమ్

కోదై పిఱన్దవూర్✲ కోవిన్దన్ వాళుమూర్✲
శోదిమణిమాడమ్ తోన్టుమూర్✲ నీదియాల్
నల్లపత్తర్, వాళ్లుమూర్✲ నాన్మఱైగళోదుమూర్✲
విల్లిపుత్తూర్, వెదక్కోనూర్✲
పాదకజ్గళ్ తీర్కుమ్ పరమనడికాట్టుమ్✲
వేదమనైత్తుక్కుమ్ విత్తాగుమ్ - కోదై తమిళ్లు✲
ఐయైన్దుమైన్దుమ్ అఱియాద మానిడరై✲
వెయం శుమప్పదుం వమ్బు
తిరువాడిప్పూరత్తిల్ శగత్తుదిత్తాళ్ వాళ్లియే✲
తిరుప్పావై ముప్పదుం శెప్పినాళ్ వాళ్లియే✲
పెరియాళ్వార్ పెత్తెదుత్త పెణ్బిళ్ళైవాళ్లియే✲
పెరుమ్బూదూర్ మామునిక్కు పిన్నానాళ్ వాళ్లియే✲
ఒరునూత్తు నాల్పత్తుమూన్టు తైత్తాళ్ వాళ్లియే✲
ఉయరరజ్గత్కే కణ్ణియుగన్దళిత్తాళ్ వాళ్లియే✲
మరువారుం తిరువల్లి వళనాడి వాళ్లియే✲
వణ్ పుదువై నగర్కోదై మలర్ పదజ్గళ్ వాళ్లియే

ఆండాళ్ తిరువడిగళే శరణం
జీయర్ తిరువడిగళే శరణం

తిరునక్షత్ర తనియలు

పూరమ్ - ఆండాళ్ - ఆడి

కర్కటే పూర్వ ఫల్గున్యాం తులసీ కాననోద్భవామ్ ।
పాణ్డ్యే విశ్వమ్భరాం గోదాం వన్దే శ్రీరంగనాయకీమ్ ॥

నీళాతుఙ్గస్తన గిరితటీ సుప్తముద్బోధ్య కృష్ణమ్
పారార్థ్యం స్వం శ్రుతిశతశిర స్సిద్ధ మధ్యాపయన్తీ ।
స్వోచ్ఛిష్టాయాం స్రజి నిగళితం యా బలాత్కృత్య భుఙ్క్తే
గోదా తస్యై నమ ఇదమిదం భూయ ఏవాస్తు భూయః ॥
కోదై పిఱన్దవూర్ ....వమ్బు ।
తిరువాడిప్పూరత్తిల్ ....వాళ్ళియే ॥

నాళ్ పాట్టులు - (ఉపదేశ రత్తినమాలై)

ఇన్ఱోతిరువాడిప్పూరం ఎమక్కాగ
వన్ఱో విఙ్గాణ్డాళ వతరిత్తాళ్, కున్ఱాద
వాళ్వాన వైకున్దవాన్ పోగన్దన్నై యిగళ్న్దు
ఆళ్వార్ తిరుమకళారాయ్.(22వ పా.)
పెరియాళ్వార్ పెణ్పిళ్ళైయాయ్. ఆణ్డాళ్ పిఱన్ద
తిరువాడి పూరత్తిన్ శీర్మై. ఒరునాళై
క్కుణ్డో । మనమే యణర్న్దుపార్ ; ఆణ్డాళు
క్కుణ్డాగి లొప్పిదఱ్కు ముణ్డు.(23వ పా.)
అఞ్జుక్కుడి క్కొరు శన్దదియాయ్, ఆళ్వార్గళ్
తఞ్జయలై విఞ్జినిఱ్కుం తన్మైయళాయ్, పిఞ్జాయ్
పళుత్తాళై యాణ్డాళై పత్తియుడన్ నాళుమ్,
వళుత్తాయ్ మనమే మగిళ్న్దు.(24వ పా.)

గోదాచతుఃశ్లోకి

నిత్యాభూషా నిగమశిరసా నిస్సమోత్తుఙ్గవార్తా
కాన్తోయస్యాః కచవిలులితైః కాముకో మాల్యరత్నైః ।
సూక్త్యా యస్యాః శ్రుతిసుభగయా సుప్రభాతా ధరిత్రీ
సైషా దేవీ సకలజననీ సిఞ్చతాం మామపాఙ్గైః ॥

మాతాచేత్తులసీ పితా యదితవ శ్రీవిష్ణుచిత్తో మహాన్
భ్రాతాచే ద్యతిశేఖరః ప్రియతమః శ్రీరఙ్గధామాయది ।
జ్ఞాతార స్తనయా స్త్వదుక్తి సరస స్తన్యేన సంవర్ధితాః
గోదాదేవి ! కథం త్వమన్య సులభా సాధారణా శ్రీరసి ॥

కల్పాదౌ హరిణా స్వయం జనహితం దృష్టేన సర్వాత్మనామ్
ప్రోక్తం స్వస్యచ కీర్తనం ప్రపదనం స్వస్మై ప్రసూనార్పణమ్ ।
సర్వేషాం ప్రకటం విధాతుమవిశం శ్రీధన్వినవ్యేపురే
జాతాం వైదిక విష్ణుచిత్త తనయాం గోదా ముదారాం స్తుమః ॥

ఆకూతస్య పరిష్క్రియా మనుపమా మాసేచవం చక్షుషోః
ఆనన్దస్య పరమ్పరా మనుగుణా మారామశైలేశితుః ।
తద్దోర్మధ్య కిరీటకోటి ఘటిత స్వోచ్ఛిష్ట కస్తూరికా
మాల్యామోద సమేధితాత్మ విభవాం గోదా ముదారాం స్తుమః ॥

+++

స్వోచ్ఛిష్ట మాలికా బన్ధగన్ధ బన్ధుర జిష్ణవే ।
విష్ణుచిత్త తనూజాయై గోదాయై నిత్యమఙ్గళమ్ ॥
మాదృశా కిఞ్చనత్రాణ బద్ధకఙ్కణ సాణయే ।
విష్ణుచిత్త తనూజాయై గోదాయై నిత్యమఙ్గళమ్ ॥
శ్రీమత్యై విష్ణుచిత్తార్య మనోనన్దన హేతవే ।
నన్దనన్దన సున్దర్యై గోదాయై నిత్యమఙ్గళమ్ ॥
కర్కటే పూర్వఫల్గున్యాం తులసీ కాననోద్భవామ్ ।
పాణ్డ్యే విశ్వమ్భరాం గోదాం వన్దే శ్రీరఙ్గనాయకీమ్ ॥

శ్రీ భూ పిరాట్టులతులన

లక్ష్మీదేవియొక్క అవతారము సీతాదేవి యనియు, భూపిరాట్టి యవతారము ఈ యాండాళ్ళు తల్లి యనియు పెద్దల నిర్ణయము. కాబట్టి వారిరువురి తులనను ఒకింత పరికింతము.

సీతాదేవి : యజ్ఞమును చేయసంకల్పించి కర్షణ సంస్కారార్థమై దునుచున్న భూమిలోనుండి యవతరించెను.

గోదాదేవి : ఎంతోకాలమునుండి శ్రీవటపత్రశాయికై తులసిని పుష్పములను పూయించి సేవను గావించుచున్న నందనవనమున యవతరించెను.

సీతాదేవి : ఈమె తండ్రిగారు నిష్కామకర్మ యోగావలంబన పరులైన ప్రాథమిక సోపానావలంబులు.

గోదాదేవి : ఈమె తండ్రిగారు చరమపురుషార్థముగా పరిగణింపబడిన "ప్రసూనార్పణం" పుష్పమాలా కైంకర్యతత్పరులై చరమసీమ యధిష్ఠించినవారు.

సీతాదేవి : విభవావతారుడగు శ్రీరామచంద్రునకు భార్య.

గోదాదేవి : ఆ శ్రీరామచంద్రుని వరకు సమస్త ఇక్ష్వాకు ప్రభువులచే ననాదిగ నారాధింపబడుచు వచ్చిన శ్రీరఙ్గనాథుని భార్య.

సీతాదేవి : ఈమె భర్తయగు శ్రీరాముడు ఒక్కసారి మాత్రమే శబరి ద్వారా భాగవత శేషమును గ్రోలిన అల్పభాగ్యశాలి.

గోదాదేవి : నేటివరకును గోదోచ్ఛిష్ట మాలికలను ధరించక వటపత్రశాయికి తెల్లవారదు.

సీతాదేవి : లంకలో చెరబెట్టబడిన తన సమకాలీనులును సజాతీయులునగు దేవతా స్త్రీల చెఱను బాపుటకై లంకలో ప్రవేశించి పడరాని పాట్లు పడినది.

గోదాదేవి : సర్వదేశ సర్వకాలములలోనున్న సకల చేతనులను ఉద్ధరించుటకై సంసార కారమున నవతరించి నేటివరకే కాదు కల్పాంతరమువరకును సమస్తచేతనులనుద్ధరించుచునేయున్నది. (తనవ్రతసంబంధములద్వారా)

సీతాదేవి : ఈమె యవతార దివసము నొక పుణ్యపర్వముగా భావించి తిరునక్షత్ర మహోత్సవము నెవ్వరును గావించుట అరుదు.

గోదాదేవి : "కర్కటే పూర్వ ఫల్గుణ్యాం తులసీ కాననోద్భవామ్ ।
పాణ్ద్యే విశ్వమ్భరాం గోదాం వన్దే శ్రీరఙ్గనాయకీమ్ ॥"
అని భారతదేశమందున్న శ్రీవైష్ణవ మతావలంబు లందరూ కోవెలలోను, తమ గృహములలోను కడుంగడుచేడుకతో నీమె యవతార దినమును పది, ఐదు, మూడు, కనీసమొక్క రోజయినను ఆచరించి తిరునక్షత్ర తనియను విన్నవించు చుందురు.

సీతాదేవి : ఈమె తండ్రి భగవంతునికి దాసుడైన జనకచక్రవర్తి.

గోదాదేవి : భగవంతుని తనకు బిడ్డగా భావించి సకలోపచారములను చేయుచున్నట్లు భావించిన పెరియాళ్వారులకు ముద్దులపుత్రిక యీమె.

సీతాదేవి : ఈమెకు సంతాన మిద్దరు శిశువులు మాత్రమే.

గోదాదేవి : ఈమెకు "జ్ఞాతార స్తనయా స్త్వదుక్తి సరసస్తన్యేన సంవర్ధితాః" అనునట్లు ఆమె ప్రతిపాదించిన రెండు ప్రబంధముల సారార్థములనెడు పాలను అనుభవించి యుజ్జీవించు బుద్ధిమంతులందరును ఈమె బిడ్డలే.

సీతాదేవి : వివాహ మంత్రములలో "అభ్రాతృఘ్నీం" అని సోదరులులేని పిల్ల పెండ్లి కర్హురాలు కాదని యున్నది. సీతాదేవికి సోదరులున్నట్లు వినలేదు.

గోదాదేవి : ఈమెకు "భ్రాతా చేద్యతిశేఖరః" అనునట్లు మనయతిరాజులే (రామానుజులే) సోదరులు. "పెరుంబూదూర్ మామునిక్కు పిన్నానాళ్ వాழ்ియే" అని కలదుకదా !

ఇట్లు బుద్ధికుశలతతో నెన్నియో విషయము లీ యిరువురి తారతమ్యమును నిరూపించుచున్నవి. దీనిచే సీతాదేవి తక్కువ గోదాదేవి ఎక్కువ అనికాదు. ప్రస్తుతము ఆండాళ్ వైభవమును చెప్పవలెను గావ నీ తారతమ్యము చమత్కారముగా సూచింప బడినది.

'గోదా' నామనిర్వచనము

"ఆండాళ్, శూడికొడుత్త నాయ్చ్చియార్" అని ద్రావిడ తిరునామములు. పెరియాళ్వార్ యీమెకు "గోదా" యని తిరునామము నుంచిరి. ఇది యనేక కల్యాణగుణములతో గర్భితమైన తిరునామము.

"స్వర్గేషు పశువాగ్వజ్రదిజ్నేత్ర ఘృణి భూజలే"

(లక్ష్యదృష్ట్యా స్త్రియాం పుంసి) గౌః అనగా గోశబ్దమునకు(అమరకోశము)

స్వర్గము, పశువు, వాక్కు, వజ్రము, దిక్, నేత్రము, కిరణము, భూమి, నీరు అను ననేకార్థములు కలవు. దీనినిబట్టి "గాం దదాతీతి గోదా" అను వ్యుత్పత్తిని బట్టి గోశబ్దార్థములనన్నింటని యీమె ప్రసాదించునది కావున ఈమెకీ తిరునామము సార్థకమైనది.

